12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు
విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టి. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 329 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తాడేపల్లిగూడెం శనివారం 3 అక్టోబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 329 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM SAT 3 OCTOBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur





## గత ప్రభుత్వం 135 లక్షల టన్నుల చెత్త వదిలింది

- నెల్లూరులో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న నారాయణ
- ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటుకు హామీ
- కాలేజీలో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన

- మిగతా 2లో

## బీసీలకు చంద్రబాబు మరోసారి వెన్నుపోటు పొడిచారు

- 34 శాతం రిజర్వేషన్ల జీవో కేవలం రాజకీయ గిమ్మిక్కేనని బొత్స విమర్శ
- చిత్తశుద్ధి ఉంటే రాజ్యాంగ సవరణకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్
- సుప్రీంకోర్టుకు వెళ్తామనడం బీసీలను మళ్లీ మోసగించడమేనని ఆరోపణ



పెన్ పవర్ డెస్క్:ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీలకు మరోసారి వెన్నుపోటు పొడిచారని వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ తీవ్ర విమర్శలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోను హైకోర్టు రద్దు చేసిన నేపథ్యంలో ఆయన స్పందించారు. ఈ జీవో న్యాయపరంగా నిలవదని తెలిసినా,

- మిగతా 2లో

## పరిశుభ్రత సామాజిక బాధ్యత..
# స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర

- నెలకు ఒక రోజైనా పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని ప్రజలకు సీఎం చంద్రబాబు పిలుపు
- పరిశుభ్రత ప్రభుత్వ బాధ్యతే కాదు, అది సామాజిక బాధ్యత అని స్పష్టీకరణ
- చెత్తను సంపదగా మార్చే కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్న ముఖ్యమంత్రి
- గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే కృష్ణా, గోదావరి నదులు కలుషితమయ్యాయని విమర్శ
- రాష్ట్రంలో వర్షపాత లోటుకు పారిశుద్ధ్య లోపాలు కూడా ఓ కారణమని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:పరిశుభ్రత కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, అది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. స్వచ్ఛాంధ్ర సాధనలో ఐదు కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలు భాగస్వాములు కావాలని, ప్రతి ఒక్కరూ నెలకు ఒక్క రోజైనా తమ పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం విజయవాడలో జరిగిన "స్వచ్ఛాంధ్ర -- స్వర్ణాంధ్ర" అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలకు మనం అందించే నిజమైన ఆస్తి స్వచ్ఛాంధ్ర కార్యక్రమమేనని అన్నారు. కేవలం రోడ్లు శుభ్రంగా ఉంటే సరిపోదని, ప్రజల ఆలోచనా విధానంలో మార్పు రావాలని అభిప్రాయపడ్డారు. తమ ప్రభుత్వం చెత్తను ఒక సమస్యగా కాకుండా, సంపదగా చూస్తోందని, చెత్త నుంచి సంపద సృష్టించే

- మిగతా 2లో




# కరవుసీమ ఇకపై కనకసీమగా మారుతుంది

- మదనపల్లెలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు శంకుస్థాపన
- సాగునీరు అందిస్తే సీమ రైతులు బంగారం పండిస్తారన్న చంద్రబాబు
- మూడేళ్లలో 36 ప్రాజెక్టులు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని వ్యాఖ్య

**కరవుపీడిత రాయలసీమ తలరాతను, రూపురేఖలను మార్చేందుకు గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌ను తీసుకొచ్చామని, ఈ ప్రాంతాన్ని ఫ్రూట్ బౌల్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అన్నమయ్య జిల్లా మదనపల్లెలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి 'రాయలసీమ హార్టికల్చర్ హబ్', 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్'లకు ఆయన శంకుస్థాపన చేశారు.**

పెన్ పవర్ డెస్క్:ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. సాగునీరు అందిస్తే సీమ రైతులు బంగారం పండిస్తారని అన్నారు. రూ. లక్ష కోట్ల పెట్టుబడితో రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేసే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, కరవు సీమ ఇకపై కనకసీమగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. 2026 అక్టోబర్ 2వ తేదీ ఈ ప్రాంత చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అదనంగా ఆరు లక్షల హెక్టార్లలో ఉద్యాన పంటలను విస్తరిస్తామని, ఈ హబ్ ద్వారా పంటల ఉత్పత్తి, ధరల స్థిరీకరణ సాధ్యమవుతుందని

- మిగతా 2లో



## మీరు మా ఏపీ ముద్దుబిడ్డ"..
### అనంత్ అంబానీని ఆత్మీయ ఆలింగనం చేసుకున్న చంద్రబాబు

- నన్ను ఏపీ బిడ్డగా చూడాలంటూ అనంత్ అంబానీ భావోద్వేగ ప్రసంగం
- ఎమోషనల్ గా స్పందించిన చంద్రబాబు
- కార్యక్రమానికి హాజరైన కేంద్ర మంత్రి నిర్మల, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- రాష్ట్ర అభివృద్ధిలో రిలయన్స్ భాగస్వామ్యం కావాలని సీఎం ఆకాంక్ష



## ఉచ్చు బిగిస్తున్న ఈడీ..
### వివేకా హత్య కేసులో కీలక పరిణామం

- వివేకా హత్య కేసులో ఎంపీ అవినాష్ రెడ్డికి ఈడీ నోటీసులు
- ఈ నెల 14న విచారణకు హాజరుకావాలని స్పష్టీకరణ
- రూ.40 కోట్ల డీల్‌పై మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు
- గతంలో అవినాష్ రెడ్డి ఇంట్లో రూ.24 లక్షలు స్వాధీనం చేసుకున్న అధికారులు
- సీబీఐ ఛార్జిషీట్ ఆధారంగా దర్యాప్తు ముమ్మరం చేసిన ఈడీ

పెన్ పవర్ డెస్క్:మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆర్థిక లావాదేవీలు, మనీలాండరింగ్ కోణంలో

- మిగతా 2లో

పంజాబ్ సరిహద్దులో ఇద్దరు చొరబాటుదారులు
# హతం



- టార్న్ టారన్ జిల్లాలో చొరబాటు యత్నాన్ని భగ్నం చేసిన బీఎస్ఎఫ్
- హెచ్చరికలు పట్టించుకోకపోవడంతో కాల్పులు జరిపిన దళాలు

- మిగతా 2లో

## రాయలసీమ రైతుల తల రాతలు మారబోతున్నాయి

- రాయలసీమలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ఏర్పాటుకు అంకురార్పణ
- మదనపల్లెలో శంకుస్థాపన చేసిన నిర్మలా సీతారామన్, చంద్రబాబు
- రైతులకు సాంకేతికతను అందిస్తే అద్భుతాలు సృష్టిస్తారన్న పవన్




పెన్ పవర్ డెస్క్:రాయలసీమను ప్రపంచ స్థాయి ఉద్యాన కేంద్రంగా (గ్లోబల్ హార్టికల్చర్ హబ్) తీర్చిదిద్దే ప్రాజెక్టుకు శుక్రవారం అంకురార్పణ జరిగింది. మదనపల్లెలో 'రాయలసీమ రైజింగ్' పేరుతో చేపట్టిన ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... రూ. లక్ష కోట్ల పెట్టుబడితో చేపడుతున్న

- మిగతా 2లో



## హనుమాన్ చాలీసా చదివి ధైర్యం తెచ్చుకున్నా..
### మోదీతో వీడియోకాల్‌లో స్మిత్ భావోద్వేగం

పెన్ పవర్ డెస్క్: ఫ్లైదుబాయ్ విమానం కాక్‌పిట్‌లో జరిగిన హింసాత్మక ఘటనలో వీరోచితంగా పోరాడి గాయపడిన భారత కెప్టెన్ స్మిత్ మచ్చర్ ను ప్రధాని నరేంద్రమోదీ ఫోన్‌లో పరామర్శించారు. యూఏఈలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతోన్న మచ్చర్‌తో మోదీ వీడియో కాల్‌లో మాట్లాడారు. ఆయన అరోగ్య పరిస్థితి గురించి ప్రధాని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాక్‌పిట్‌లో తనకు ఎదురైన విపత్కర పరిస్థితి గురించి మోదీకి కెప్టెన్ స్మిత్

- మిగతా 2లో

## కండక్టర్‌గా సీఎం విజయ్..
### బస్సుల్లో మహిళలకు స్వయంగా టికెట్ల పంపిణీ..

- తమిళనాడులో మహిళల ఉచిత బస్సు పథకం 'వెట్రి పయనం' విస్తరణ
- గాంధీ జయంతి సందర్భంగా పథకాన్ని ప్రారంభించిన సీఎం విజయ్
- ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులకు కూడా వర్తించనున్న ఉచిత ప్రయాణం
- ఈ పథకంతో రోజుకు 84 లక్షల మంది మహిళలకు ప్రయోజనం
- మహిళలతో పాటు ట్రాన్స్‌జెండర్లకు కూడా ఈ పథకం వర్తింపు

- మిగతా 2లో




## ముంబైలో పోటాపోటీ నిరసనలు..
### సీజేపీకి వ్యతిరేకంగా 'జెన్ నెక్స్ట్ ' ఆందోళన

- సీఈసీ రాజీనామాను డిమాండ్ చేస్తూ ముంబైలో కాక్రోచ్ జనతా పార్టీ ఆందోళన
- సీజేపీకి వ్యతిరేకంగా 'జెన్ నెక్స్ట్ ముంబై' గ్రూప్ కౌంటర్ నిరసన
- పోటాపోటీ ప్రదర్శనలతో ముంబైలో ఉద్రిక్త వాతావరణం
- సోషల్ మీడియాలోనూ ఇరువర్గాల మద్దతుదారుల మధ్య మాటల యుద్ధం
- భారీగా మోహరించిన పోలీసులు, భద్రతా బలగాలు

- మిగతా 2లో



## అతడి నిమజ్జనం ఇంకా మిగిలే ఉంది

- జ్ఞానూ 'విసర్జన్' జరగాలన్న ప్రకాశ్ రాజ్
- సర్ ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపణ
- సీఈసీ వైదొలిగేంత వరకు పోరాడాలని పిలుపు

పెన్ పవర్ డెస్క్:ప్రముఖ నటుడు, సామాజిక కార్యకర్త ప్రకాశ్ రాజ్ మరోసారి తనదైన శైలిలో వ్యాఖ్యలు చేశారు. దేశంలో గణేశుడి నిమజ్జనం పూర్తయిందని, కానీ జ్ఞానూ నిమజ్జనం ఇంకా మిగిలే ఉందని సీఈసీని ఉద్దేశించి పరోక్ష వ్యాఖ్యలు చేశారు.

- మిగతా 2లో






# ఎల్ నినోలో వసంతకాలం

దక్షిణార్ధ గోళంలో వసంతకాలం మొదలైంది. చిలీలోని అటకామా ఎడారి సైతం పూలతో కళకళలాడుతోంది. భూమిపై అత్యంత పొడి ప్రాంతాల్లో ఒకటిగా పేరొందిన ఈ ఎడారిలో ప్రస్తుతం ఎటుచూసినా రంగురంగుల పూలే కనిపిస్తున్నాయి. ఈ ఏడాది ప్రారంభంలో ఎల్‌నినో వాతావరణ పరిస్థితుల ప్రభావంతో భారీ వర్షాలు కురిశాయి. దీంతో ఎడారిలోని లక్షలాది విత్తనాలు, మొక్కల దుంపలు మొలకెత్తి పూలు పూశాయి. వాటిలో కొన్ని దశాబ్దాలుగా నేలలోనే నిద్రాణంగా ఉన్నాయి.“ఇది అరుదైన అద్భుతం. ఇక్కడ 200కు పైగా మొక్కల జాతులు కనిపిస్తున్నాయి. ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లో పూలు పూసే తీరుతో పోలిస్తే ఈ దృశ్యం పూర్తిగా భిన్నం. అసాధారణమైనది” అని నేషనల్ ఫారెస్ట్ కార్పొరేషన్ (కోనాఫ్) రక్షిత ప్రాంతాల విభాగం అధిపతి జార్జ్ కారబాంటెస్ అసోసియేటెడ్ ప్రెస్‌తో చెప్పారు.పసిఫిక్ మహాసముద్రం, ఆండీస్ పర్వతాల మధ్య అటకామా ఎడారి విస్తరించి ఉంది. చిలీ ఉత్తర తీర ప్రాంతంలో సుమారు 1,600 కిలోమీటర్ల మేర వ్యాపించింది.

**చలికాలం నుంచి...**

చలికాలం నుంచి వసంతకాలంలోకి మారే సమయంలో ఇక్కడ పూలు పూయడం సాధారణమే. అయితే ఈ ఏడాది ఎడారిలోని గోధుమరంగు రాతి దిబ్బలు, ఇసుక మైదానాలు రంగురంగుల అడవి పూలతో నిండిపోయాయి. ఈ ప్రకృతి దృశ్యాన్ని స్థానికులు ‘డియెసియెర్టో ఫ్లోరిడో’ (పూలతో విరబూసిన ఎడారి) అని పిలుస్తారు.“ఎడారి అంటే అంతా గోధుమరంగులోనే ఉంటుందని అనుకునేవాడిని. అదే నా మనసులో ఉన్న ఎడారి చిత్రం. ఇక్కడ భారీగా వర్షాలు కురిశాయని తెలుసు. అందమైన పచ్చదనాన్ని చూస్తానని భావించాను. కానీ ఇక్కడి దృశ్యం అద్భుతంగా ఉంది” అని చిలీలో పుట్టి, ఆస్ట్రేలియాలో జీవితమంతా గడిపిన 51 ఏళ్ల ఫెలిక్స్ బండా చెప్పారు. అటకామా ఎడారిని సందర్శించడం ఇదే తొలిసారి అని తెలిపారు.

**రికార్డు స్థాయి వర్షాలతో రంగుల హరివిల్లు...**

జులై, ఆగస్టు నెలల్లో చిలీలోని పలు ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదైంది. 1950వ దశకంలో వర్షపాతం కొలతలు ప్రారంభించినప్పటి నుంచి కొన్ని ప్రాంతాల్లో ఇంత భారీ వర్షాలు ఎప్పుడూ నమోదు కాలేదు. ప్రపంచ ఉష్ణోగ్రతలు వేగంగా పెరిగేందుకు కారణమయ్యే ‘సూపర్ ఎల్‌నినో’ వాతావరణ పరిస్థితులు ఈ వర్షాలకు కారణమని శాస్త్ర వేత్తలు చెబుతున్నారు.“వర్షపాతం నమోదుచేయడం ప్రారంభించినప్పటి నుంచి చూస్తే.. కొన్ని ప్రాంతాల్లో 160, 180, 190 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. పరిమాణం పరంగా ఇవి అత్యధిక గణాంకాలు” అని కోనాఫ్ అటకామా జీవవైవిధ్య పరిరక్షణ విభాగం అధిపతి, జీవశాస్త్రవేత్త సీజర్ పిజారో వివరించారు. ప్రస్తుతం చోటుచేసుకున్న ఈ పరిణామానికి కారణం ‘సూపర్ ఎల్‌నినో’ అని చెప్పారు.భారీ వర్షాల వల్ల చిలీలోని పలు ప్రాంతాల్లో వరదలు, తీవ్ర నష్టం సంభవించాయి. అయితే ఉత్తర ప్రాంతంలోని అటకామా ఎడారిలో మాత్రం పూలు విరబూసేందుకు ఈ వర్షాలు దోహదపడ్డాయి. ఈ ఏడాది సుమారు 17 వేల చదరపు కిలోమీటర్ల మేర ఎడారి పూలతో నిండిపోయినట్లు అంచనా వేస్తున్నారు. ఇది చిలీలో అత్యధిక జనాభా నివసించే శాంటియాగో మెట్రోపాలిటన్ ప్రాంతానికి దాదాపు సమానం.

**కోనాఫ్ అంచనాల ప్రకారం...**

1997 తర్వాత అత్యంత విస్తృతంగా, తీవ్రస్థాయిలో పూలు విరబూసిన ఏడాదిగా 2026 నిలవనుంది.భారీ వర్షాలతో ఎడారిలోని జీవ పదార్థం క్రియాశీలమైందని పిజారో వివరించారు. దీనిని ‘జెర్మ్‌ప్లాసమ్’గా పిలుస్తారు. ఇందులో విత్తనాలు, దుంపలతో పాటు వివిధ అకశేరుకాలు, సరీసృపాల గుడ్లు కూడా ఉంటాయి. తగినంత తేమ లభించడంతో ఇవి తిరిగి జీవక్రియలను ప్రారంభించాయి.ఫలితంగా ఎడారిలో 200కు పైగా మొక్కలు, పూల జాతులు కనిపిస్తున్నాయి. ఎరుపు, పసుపు రంగుల్లో నాన్యుకాస్, ఊదా రంగులో రాక్ పర్స్‌లేన్, తెల్లని సుస్పిరోస్, నారింజ రంగులో టెర్సియోపెలోస్ పూలు ఎడారికి కొత్త అందాన్ని తెచ్చాయి. స్థానికంగా కనిపించే ‘గర్రా డె లియోన్’ అనే మొక్క కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. కొండలు, మైదానాలు, లోయలు పూలతో నిండిపోయాయి.“30 నుంచి 40 ఏళ్లుగా పచ్చదనం, పూలు కనిపించని కొండలు, పర్వత ప్రాంతాల్లోనూ ఇప్పుడు పూలు విరబూశాయి. ఎడారిలోని ఈ విత్తనాలు, ఇతర జీవ పదార్థాలు ఎన్నో ఏళ్ల పాటు, ఒక్కోసారి దశాబ్దాల పాటు నిద్రాణంగా ఉండగలవు. ఈ ఏడాది కొండలపై కనిపిస్తున్న దృశ్యాలే అందుకు నిదర్శనం” అని పిజారో చెప్పారు.

**పర్యాటకుల సందడి...**

అటకామా ఎడారిలో పూలు విరబూయడంతో దేశీయ, విదేశీ పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. జనసంచారం తక్కువగా ఉండే మారుమూల ప్రాంతాలకు వెళ్లి.. ఎడారి అంతటా విస్తరించిన లక్షలాది పూలను చూసి మురిసిపోతున్నారు. తీర ప్రాంతం నుంచి క్షితిజం వరకు పూలతో నిండిన దృశ్యాలను ఆస్వాదిస్తున్నారు.నవంబరులో ఈ ప్రకృతి దృశ్యం ముగిసేలోగా అటకామా ప్రాంతంలో దాదాపు 3 లక్షల రాత్రి బసలతో కూడిన పర్యటనలు నమోదవుతాయని జాతీయ పర్యాటక సచివాలయం అంచనా వేసింది. దీంతో ఈ సీజన్‌లో ‘డియెసియెర్టో ఫ్లోరిడో’ ఆ ప్రాంతంలోని ప్రధాన పర్యాటక ఆకర్షణల్లో ఒకటిగా నిలవనుంది.చిలీ మధ్య ప్రాంతంలోని కోల్‌చాగువా లోయలో ఉన్న శాంటా క్రూజ్ పట్టణానికి చెందిన చెఫ్ ఫ్రాంకో మోయా (37), తన ప్రేయసితో కలిసి అటకామా ఎడారిని సందర్శించారు. తన పుట్టినరోజు వేడుకల్లో భాగంగా దాదాపు వెయ్యి కిలోమీటర్లు (620 మైళ్లు) ప్రయాణించి ఎడారిలోని పలు ప్రాంతాలను చుట్టివచ్చారు.“ఇంతటి పొడి ప్రాంతంలో పూలు ఎలా పెరుగుతున్నాయో చూడటం ఆశ్చర్యం కలిగించింది. ఇక్కడికి రావడం ఇదే తొలిసారి. ఈ దృశ్యం నిజంగా నన్ను ఆశ్చర్యపరిచింది” అని ఫ్రాంకో మోయా చెప్పారు.

## హనుమాన్ చాలీసా చదివి ధైర్యం తెచ్చుకున్నా..

- మొదటి పేజి తరువాయి

వివరించారు. “అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో మీరు చూపించిన సమయస్ఫూర్తి, ధైర్యసాహసాలు అభినందనీయం. మీ ప్రాణం కంటే ప్రయాణికుల భద్రత కోసం పోరాడిన మీరు ఎంతోమందికి స్ఫూర్తిదాయకం. మీరు కోలుకోవాలని యావత్ భారతావని ప్రార్థిస్తోంది. భారతీయులు ఇతరుల ప్రాణాలు తీసేవారు కాదు.. ఇతరులను రక్షించడం కోసం తమ సొంత ప్రాణాలను పణంగా పెట్టడానికి సిద్ధపడతారని మన దేశం గర్వంగా చెప్పగలదు” అని స్మిత్‌తో మాట్లాడుతూ మోదీ ఆయనను ప్రశంసించారు. మోదీ నుంచి ఫోన్ కాల్ రావడంతో స్మిత్ ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు. “మీరు నాకు అత్యంత ఆరాధ్యమైన వ్యక్తి. మీ నుంచి కాల్ రావడం చాలా ప్రత్యేకంగా, గర్వంగా ఉంది. ఇది నేను కలలో కూడా ఊహించని క్షణం. అనుకోని పరిస్థితులు ఎదురైనప్పుడు నేను హనుమాన్ చాలీసాను పఠిస్తాను. కాక్‌పిట్‌లో ఘర్షణ సమయంలోనూ దాన్నే జపించా. ఆ సమయంలో నేను గాయపడినా దాని గురించి ఆలోచించలేదు. ఎవరి ప్రాణాలు పోవొద్దనే ప్రార్థించా. నేను ఎలాగైనా లేవాలి.. లేదంటే నాతో పాటు అందరూ మరణిస్తారని అర్థం చేసుకున్నా” అని ప్రధానికి తెలిపారు. అంతకుముందు స్మిత్ కుటుంబసభ్యులతో మోదీ మాట్లాడిన సంగతి తెలిసిందే. ఆయనకు అన్ని విధాలా అండగా ఉంటామని, అవసరమైన సాయం అందిస్తామని ప్రధాని హామీ ఇచ్చారు. ప్రస్తుతం స్మిత్ యూఏఈలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని అక్కడి భారత దౌత్యకార్యాలయం వెల్లడించింది. దుబాయ్ నుంచి ఇజ్రాయెల్ బయల్దేరిన ఫ్లైదుబాయ్ విమానం కాక్‌పిట్‌లో ఈ దాడి ఘటన చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. కెప్టెన్ స్మిత్‌పై కో–పైలట్ దాడి చేసి ఆయనను తీవ్రంగా గాయపర్చారు. కత్తిపోట్లతో శరీరం నుంచి రక్తం ధారగా కారుతున్నా.. విమానం కూలకుండా చూసి ఎంతోమంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడగలిగారు స్మిత్. దీంతో ఆయనపై ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఆయన హీరో అని, 9/11 లాంటి మారణహోమాన్ని నివారించారని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కొనియాడారు.

## అతడి నిమజ్జనం ఇంకా మిగిలే ఉంది

- మొదటి పేజి తరువాయి

గాంధీ జయంతి సందర్భంగా సోషల్ మీడియాలో విడుదల చేసిన ఒక వీడియో సందేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఎన్నికల జాబితాల ప్రత్యేక సవరణ (సర్) ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న నిరసనలకు ఆయన మద్దతు పలికారు. కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, కాక్రోచ్ జనతా పార్టీ వంటివి ఢిల్లీ, ముంబైలలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాయని.. ఈ శాంతియుత నిరసనల్లో ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని, సీఈసీ వైదొలిగే వరకు పోరాడాలని ప్రకాశ్ రాజ్ పిలుపునిచ్చారు.
ఓటర్ల జాబితా నుంచి పెద్ద సంఖ్యలో పేర్లను అక్రమంగా తొలగిస్తున్నారని నిరసనకారులు ఆరోపిస్తున్నారు. ఈ సవరణ ప్రక్రియ విషయంలో మిగతా ఇద్దరు ఎన్నికల కమిషనర్లు కూడా పలుమార్లు అభ్యంతరాలు తెలిపినట్లు వార్తలు రావడం ఈ వివాదాన్ని మరింత తీవ్రతరం చేసింది. ఈ ఆందోళనల నేపథ్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద 700 మందికి పైగా నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ముంబైలోనూ భారీగా పోలీసులు మోహరించారు.

# మీరు మా ఏపీ ముద్దుబిడ్డ”..

“అనంత్ అంబానీ... మీరు ఆంధ్రప్రదేశ్ ముద్దుబిడ్డ” అంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీని ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. అన్నమయ్య జిల్లా మదనపల్లెలో శుక్రవారం జరిగిన గ్లోబల్ హార్టికల్చర్ హబ్ శంకుస్థాపన కార్యక్రమంలో ఈ అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన అనంత్ అంబానీ ప్రసంగం అనంతరం, ముఖ్యమంత్రి స్వయంగా ఆయన వద్దకు వెళ్లి అభినందించి, ఆప్యాయంగా హత్తుకోవడం సభలో ఉన్నవారిని ఆకట్టుకుంది.
అంతకుముందు, సభలో ప్రసంగించిన అనంత్ అంబానీ ఆంధ్రప్రదేశ్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. తనను ఆంధ్రప్రదేశ్ బిడ్డగా భావించాలని, రాష్ట్ర అభివృద్ధికి తాను ఏం చేయాలో మార్గనిర్దేశం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. ఆయన ప్రసంగానికి సభికుల నుంచి విశేష స్పందన లభించింది. అనంత్ ప్రసంగం ముగియగానే కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ ఆయనను అభినందించారు. అనంతరం ప్రసంగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, అనంత్ అంబానీ మాటలపై స్పందించారు. “అనంత్ అంబానీని మన రాష్ట్ర ముద్దుబిడ్డగా భావిస్తున్నాం. రాష్ట్ర అభివృద్ధిలో రిలయన్స్ సంస్థ మరింతగా భాగస్వామి కావాలి” అని వేదికపై నుంచి ప్రకటించారు.మదనపల్లెలో ఏర్పాటు చేయనున్న గ్లోబల్ హార్టికల్చర్ హబ్ (+ఎఎ), ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ (Xూూ)కు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, అనంత్ అంబానీ, మంత్రి నారా లోకేశ్ కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. సుమారు రూ.లక్ష కోట్ల అంచనా వ్యయంతో ఈ హబ్‌ను అభివృద్ధి చేయనున్నారు.
ఇందులో రూ.40 వేల కోట్లు కేంద్ర ప్రభుత్వ సహకారంతో, మరో రూ.60 వేల కోట్లు ప్రైవేటు పెట్టుబడుల ద్వారా సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాయలసీమలో ఉద్యాన రంగం అభివృద్ధి, రైతుల ఆదాయం పెంపు, ఆధునిక సాగు విధానాలు, ఎగుమతుల ప్రోత్సాహానికి బాటలు పడతాయని ప్రభుత్వం వివరించింది.
కార్యక్రమం అనంతరం ముఖ్య నేతలు మొక్కలు నాటారు. ఉద్యాన రంగానికి సంబంధించి ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. ఈ సమావేశంలో మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, బీసీ జనార్దన్ రెడ్డి, రాంప్రసాద్ రెడ్డి, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కరవుసీమ ఇకపై కనకసీమగా మారుతుంది

- మొదటి పేజి తరువాయి

వివరించారు.ఎన్టీ రామారావు ప్రారంభించిన సాగునీటి ప్రాజెక్టులను ముందుకు తీసుకెళుతున్నామని, హంద్రీనీవా లేకపోతే మదనపల్లె ప్రాంతం వలసలతో ఖాళీ అయ్యేదని గుర్తుచేశారు. మూడేళ్లలో రూ.35,000 కోట్లతో 36 ప్రాజెక్టులను పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. హంద్రీనీవా ఫేజ్–2, వెలిగొండ ఫేజ్–2, మడకశిర బ్రాంచ్ కెనాల్ విస్తరణ పనులను పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీని ‘ఆంధ్రా బిడ్డ’ అని అభివర్ణించిన చంద్రబాబు, తిరుమలకు
ఉచితంగా ఎలక్ట్రిక్ బస్సులు అందించడంపై ప్రశంసించారు. పోలవరం ప్రాజెక్టు పనులు వేగంగా సాగుతున్నాయని, దాన్ని కూడా పూర్తి చేసి ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభిస్తామని తెలిపారు.

## గత ప్రభుత్వం 135 లక్షల టన్నుల చెత్త వదిలింది

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ‘స్వచ్ఛ భారత్ – స్వచ్ఛాంధ్ర’ కార్యక్రమానికి ప్రజలందరి సహకారం అవసరమని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ అన్నారు. ఈరోజు నెల్లూరులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో జరిగిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలేజీ ప్రాంగణంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మిస్తామని ప్రకటించి, ఆధునిక క్రికెట్ స్టేడియం పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్రతో కలిసి మంత్రి నారాయణ మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కాలేజీలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ పనులను వెంటనే ప్రారంభించి మూడు దశల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. స్వచ్ఛాంధ్ర కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి నెలా ఒక రోజు కేటాయిస్తున్నారని గుర్తుచేశారు.
ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై మంత్రి నారాయణ తీవ్ర విమర్శలు చేశారు. “గొడ్డలి పార్టీ రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించింది. గత ప్రభుత్వం 135 లక్షల టన్నుల చెత్తను వదిలి వెళ్తే, మేం వాటన్నింటినీ క్లియర్ చేస్తున్నాం” అని ఆరోపించారు. వైజాగ్, గుంటూరులో వేస్ట్ ఎనర్జీ ప్లాంట్లు పనిచేస్తున్నాయని తెలిపారు. పట్టాల పేరుతో గత ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, తమ ప్రభుత్వం పేదలకు శాశ్వత నివాస పత్రాలు అందిస్తోందని మంత్రి వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తన అపార అనుభవంతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని ఆయన అన్నారు.

## ఉచ్చు బిగిస్తున్న ఈడీ.. వివేకా హత్య కేసులో కీలక పరిణామం

- మొదటి పేజి తరువాయి

దర్యాప్తు చేస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), కడప వైసీపీ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి నోటీసులు జారీ చేసింది. అక్టోబర్ 14న హైదరాబాద్‌లోని తమ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని ఆ నోటీసుల్లో స్పష్టం చేసింది. ఈ కేసులో రూ.40 కోట్ల డీల్ జరిగిందనే ఆరోపణలపై ఈడీ ప్రధానంగా దృష్టి సారించింది.వివేకా హత్య కేసులో సీబీఐ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్, ఛార్జిషీట్ల ఆధారంగా ఈడీ రంగంలోకి దిగింది. 2025 ఆగస్టులో ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్ఏ) కింద కేసు నమోదు చేసి దర్యాప్తును వేగవంతం చేసింది. హత్య కోసం కుట్రదారులు సమకూర్చాలనుకున్న రూ.40 కోట్లు ఎక్కడి నుంచి తీసుకురావాలనుకున్నారు? అంత పెద్ద మొత్తాన్ని వారికి ఎవరు అందించారు? అనే కోణంలో ఈడీ ఆరా తీస్తోంది. అలాగే, హత్యలో పాల్గొన్న నిందితులకు అడ్వాన్స్‌గా ఇచ్చిన రూ.4 కోట్ల నగదు మూలాలపై కూడా దర్యాప్తు ముమ్మరం చేసింది. 2019 నుంచి నిందితులు, అనుమానితుల బ్యాంకు లావాదేవీలు, నిధుల కదలికలపై నిశితంగా పరిశీలిస్తోంది.ఈ కేసు దర్యాప్తులో భాగంగా ఈడీ ఇప్పటికే పలువురిని విచారించింది. అప్రూవర్‌గా మారిన దస్తగిరితో పాటు ఇతర నిందితులైన ఎర్ర గంగిరెడ్డి, సునీల్ యాదవ్, ఉమాశంకర్‌రెడ్డిలను ప్రశ్నించి వారి నుంచి కీలక వివరాలు సేకరించింది. దీనికి కొనసాగింపుగా గతంలో ఆగస్టు 21న హైదరాబాద్, కడప జిల్లాల్లోని ఆరు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించింది. ఈ సోదాల్లో భాగంగా ఎంపీ అవినాష్ రెడ్డి నివాసంలో లెక్కల్లో చూపని రూ.24 లక్షల నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నగదుతో పాటు రెండు లాకర్ల తాళాలు, కొన్ని కీలకమైన దస్త్రాలను కూడా అప్పట్లో సేకరించారు.గత సోదాల్లో లభించిన ఆధారాలు, ఇతర నిందితుల విచారణలో వెల్లడైన అంశాల ఆధారంగానే తాజాగా అవినాష్ రెడ్డిని ప్రశ్నించాలని ఈడీ నిర్ణయించినట్లు తెలుస్తోంది. వివేకా హత్యకు ముందు, ఆ తర్వాత జరిగిన ఆర్థిక లావాదేవీలు, నిధుల మళ్లింపు మార్గాలపై అవినాష్ రెడ్డి నుంచి వివరాలు రాబట్టే అవకాశం ఉంది. ఈ పరిణామంతో వివేకా హత్య కేసులో దర్యాప్తు మరోసారి కీలక దశకు చేరుకుంది.

## ముంబైలో పోటాపోటీ నిరసనలు.. సీజేపీకి వ్యతిరేకంగా ‘జెన్ నెక్స్ట్ ‘ ఆందోళన

ముంబైలో శుక్రవారం ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఓవైపు నిరసనలు చేపట్టగా, మరోవైపు ఆ పార్టీకి వ్యతిరేకంగా ‘జెన్ నెక్స్ట్ ముంబై’ బృందం కౌంటర్ ప్రదర్శన నిర్వహించింది. ఈ పోటాపోటీ ఆందోళనల కారణంగా నగరంలోని పలు ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.గాంధీ జయంతి సందర్భంగా సీఈసీ రాజీనామాను డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త నిరసనలకు సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే పిలుపునిచ్చారు. ఈ క్రమంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద, ముంబైలోని శివాజీ పార్క్ పరిసర ప్రాంతాల్లో ఆందోళనలు జరిగాయి. తమ నిరసనకు ప్రజలు మద్దతు ప్రకటించాలని పార్టీ ప్రతినిధి సౌరవ్ దాస్ విజ్ఞప్తి చేశారు.వీరికి ప్రతిగా జెన్ నెక్స్ట్ ముంబై సభ్యులు అంబేద్కర్ విగ్రహం వద్ద శాంతియుతంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఒక నిరసనకారుడు మాట్లాడుతూ, “అభిజీత్ దీప్కే వంటి వ్యక్తులు రాజ్యాంగాన్ని అస్థిరపరచాలని చూస్తున్నారు. కానీ రాజ్యాంగాన్ని ఎలా కాపాడుకోవాలో, ఎలా గౌరవించాలో మాకు తెలుసు. అందుకే మేం బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నాం. కాక్రోచ్ జనతా పార్టీ వైఖరిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోం” అని స్పష్టం చేశారు.
ఈ పోటాపోటీ ప్రదర్శనల ప్రభావంతో సోషల్ మీడియాలోనూ ఇరు వర్గాల మద్దతుదారుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. కొందరు జెన్ నెక్స్ట్ మద్దతుదారులు సీజేపీ సభ్యులను ‘దిమాగీ నక్సల్స్’గా అభివర్ణించగా, జెన్ నెక్స్ట్ నిరసనల వెనుక బీజేపీ హస్తం ఉందని సీజేపీ వర్గాలు ఆరోపించాయి. పరిస్థితి అదుపు తప్పకుండా పోలీసులు, భద్రతా బలగాలు భారీగా మోహరించాయి. ఓటర్ల జాబితా సవరణ అంశంపై ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా సీజేపీ చేస్తున్న ప్రచారం ఏ స్థాయిలో విభేదాలకు దారితీసిందో ఈ ఘటనలు అద్దం పడుతున్నాయి.

## పరిశుభ్రత సామాజిక బాధ్యత.. స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర

- మొదటి పేజి తరువాయి

కార్యక్రమాలను అమలు చేస్తోందని వివరించారు.గత ప్రభుత్వ హయాంలో పరిశుభ్రతను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని చంద్రబాబు విమర్శించారు. వారి వైఖరి కారణంగానే కృష్ణా, గోదావరి నదులతో పాటు కాలువల్లోకి మురుగునీరు చేరి తీవ్రంగా కలుషితమయ్యాయని ఆరోపించారు. పర్యావరణంపై పడిన ఈ ప్రభావం వాతావరణ మార్పులకు కూడా దోహదపడిందని, ప్రస్తుతం రాష్ట్రం 53 శాతం వర్షపాత లోటును ఎదుర్కోవడానికి పారిశుధ్య లోపాలు కూడా ఒక కారణమని ఆయన పేర్కొన్నారు.ప్రతి పౌరుడు స్వచ్ఛాంధ్రలో భాగస్వామి అయినప్పుడే స్వర్ణాంధ్ర లక్ష్యాలు నెరవేరతాయని చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత పాటించిన గ్రామాలు, పట్టణాలు, వివిధ సంస్థలకు అవార్డులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మంత్రులు నారాయణ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరాం తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు చంద్రబాబు మరోసారి వెన్నుపోటు పొడిచారు

- మొదటి పేజి తరువాయి

కేవలం రాజకీయ లబ్ధి కోసమే చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారని మండిపడ్డారు.“రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదని సుప్రీంకోర్టు గతంలోనే స్పష్టంగా తీర్పు ఇచ్చింది. ఈ విషయం తెలిసి కూడా చంద్రబాబు బీసీలను మోసం చేసేందుకు ఈ జీవో ఇచ్చారు. ఇప్పుడు హైకోర్టు కొట్టేయడంతో సుప్రీంకోర్టుకు వెళతానని చెప్పడం బీసీలను మరోసారి మభ్యపెట్టడమే” అని బొత్స అన్నారు. ప్రభుత్వానికి బీసీల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే, పార్లమెంటులో రాజ్యాంగ సవరణ కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.బీసీ రిజర్వేషన్లను వైసీపీ అడ్డుకుంటోందని టీడీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని బొత్స మండిపడ్డారు. వెన్నుపోటు పార్టీలో ఉన్న బీసీ నాయకులు ఇప్పటికైనా చంద్రబాబు మోసాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయడానికి బీసీ రిజర్వేషన్ల అంశాన్ని సాకుగా చూపవద్దని హితవు పలికారు. బీసీలకు చట్టబద్ధంగా రిజర్వేషన్లు దక్కేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరించాలని ఆయన స్పష్టం చేశారు.

## రాయలసీమ రైతుల తల రాతలు మారబోతున్నాయి

- మొదటి పేజి తరువాయి

ఈ ప్రాజెక్టుతో రాయలసీమ రైతుల తలరాతలు మారబోతున్నాయని, ఇది ఒక చరిత్రాత్మక ఘట్టమని అన్నారు. కష్టపడి పనిచేసే సీమ రైతులకు ప్రభుత్వం అండగా నిలిచి, సాంకేతికతను అందిస్తే అద్భుతాలు సృష్టిస్తారని కొనియాడారు. హార్టికల్చర్ హబ్‌తో పాటు, అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేయనున్న ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు కూడా పునాదిరాయి వేశామన్నారు.ఈ ప్రాజెక్టు ద్వారా సీమలోని కరవు పీడిత ప్రాంతాల్లో ఉద్యాన పంటల సాగును గణనీయంగా పెంచుతామని, సూక్ష్మ సేద్యం ద్వారా నీటి సంరక్షణకు పెద్దపీట వేస్తామని పవన్ తెలిపారు. రైతులు పండించే నాణ్యమైన పంటలకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ మెగా ప్రాజెక్టులతో రాయలసీమ జిల్లాల్లోని లక్షలాది మంది రైతులకు స్థిరమైన ఆర్థిక భద్రత లభిస్తుందని... ఈ ప్రాజెక్టు దేశ వ్యవసాయ రంగంలోనే ఒక రోల్ మోడల్‌గా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## పంజాబ్ సరిహద్దులో ఇద్దరు చొరబాటుదారులు హతం

పంజాబ్‌లోని అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఇద్దరు పాకిస్థానీ చొరబాటుదారుల ను సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) ఈరోజు కాల్చి చంపింది. భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించేందుకు వారు చేసిన ప్రయత్నాన్ని బీఎస్ఎఫ్ దళాలు సమర్థవంతంగా భగ్నం చేశాయి. ఈ ఘటనలో మరో చొరబాటుదారుడు పాకిస్థాన్ వైపు తిరిగి పారిపోయినట్లు అధికారులు తెలిపారు.వివరాల్లోకి వెళితే, టార్న్ టారన్ జిల్లాలోని ఖల్రా సెక్టార్ పరిధిలో ఉన్న రాజోకే బోర్డర్ అవుట్‌పోస్ట్ (బీఓపీ) సమీపంలో ఈ ఘటన జరిగింది. పాకిస్థాన్ వైపు నుంచి ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా భారత భూభాగం వైపు వస్తుండటాన్ని బీఎస్ఎఫ్ సిబ్బంది గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన దళాలు, ముందుకు రావొద్దని వారిని హెచ్చరించాయి.అయితే, పలుమార్లు హెచ్చరించినా వారు పట్టించుకోకుండా ముందుకు సాగడంతో బీఎస్ఎఫ్ కాల్పులు జరిపింది. ఈ కాల్పుల్లో ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. మరణించిన వారిని ఇంకా అధికారికంగా గుర్తించలేదు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పంజాబ్ పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై స్థానిక పోలీసులతో కలిసి బీఎస్ఎఫ్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఘటనా స్థలంలో సోదాలు కొనసాగుతున్నాయి.

## కండక్టర్‌గా సీఎం విజయ్..

తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని మరింత విస్తరించారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని నేడు ‘వెట్రి పయనం’ పేరుతో ఈ విస్తృత పథకాన్ని ఆయన ప్రారంభించారు. చెన్నైలోని కోయంబేడు బస్ టెర్మినస్‌లో జరిగిన కార్యక్రమంలో సీఎం స్వయంగా మహిళా ప్రయాణికులకు ఉచిత టికెట్లు అందజేసి పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ఇప్పటివరకు సాధారణ సిటీ, టౌన్ బస్సులకే పరిమితమైన ఈ పథకాన్ని ఇప్పుడు మరిన్ని సర్వీసులకు వర్తింపజేశారు. దీని ప్రకారం, ఇకపై మెట్రోపాలిటన్, పట్టణ ప్రాంతాల్లో నడిచే ఎక్స్‌ప్రెస్, లిమిటెడ్ స్టాప్ సర్వీస్ (ఎల్ఎస్ఎస్), డీలక్స్ బస్సుల్లో కూడా మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. అలాగే 40 కిలోమీటర్లు దాటిన మొఫుసిల్ ఆర్డినరీ, కొండ ప్రాంతాల్లోని ఆర్డినరీ బస్సులకు కూడా ఈ పథకం వర్తిస్తుంది.
ఈ విస్తరణతో రాష్ట్రంలోని ఏడు ప్రభుత్వ రవాణా సంస్థలకు చెందిన మొత్తం 12,692 బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. ఇది మొత్తం బస్సుల్లో సుమారు 69 శాతం. ఈ పథకం ద్వారా ప్రతిరోజూ సుమారు 84.32 లక్షల మంది మహిళలు లబ్ధి పొందుతారని అంచనా వేస్తున్నారు.ఉద్యోగాలు, కళాశాలలు, ఇతర పనుల కోసం ప్రయాణించే మహిళల ఖర్చులను తగ్గించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. దీనికి ఎలాంటి ఆదాయ పరిమితి గానీ, ప్రయాణాలపై పరిమితి గానీ లేదు. మహిళలతో పాటు ట్రాన్స్‌జెండర్లకు కూడా ఈ సౌకర్యం వర్తిస్తుంది. అయితే, ‘స్టేట్ ఎక్స్‌ప్రెస్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్’ (ఎస్ఈటీసీ) బస్సులకు ఈ పథకం నుంచి మినహాయింపు ఇచ్చారు.

# మహాత్మా మన్నించు మద్యం, మాంసం మానలేదు

సీతానగరం, పెన్ పవర్, అక్టోబర్ :02:హింసకు వ్యతిరేకంగా మహాత్మాగాంధీ అహింసా మార్గం ద్వారా పోరాటం చేసిన సంగతి స్మరించుకుంటూ గాంధీ జయంతి రోజున ఎలాంటి హింస జరగకూడదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశ, రాష్ట్ర వ్యాప్తంగా మాంసం,మద్యం విక్రయాలపై నిషేధం విధించాయి. ఆ మేరకు ఆదేశాలు జారీ చేశాయి. చికెన్ దుకాణదారులు ప్రభుత్వ ఆదేశాలుభేఖాతార్ చేస్తూ శుక్రవారం మహాత్ముడు నడిచిన సీతానగరం మండలంలోని ,సీతానగరం, రఘుదేవపురంలో యథేచ్ఛగా చికెన్ దుకాణాలు తెరిచి మాంసం విక్రయిస్తున్నారు. అధిక ధరలకు అమ్ముతూ ప్రజల సొమ్ము దోచుకుంటున్నారు. సంబంధిత అధికారులు ముందస్తుగా ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. అధికారులు



పట్టించుకోకుండా.చూసి చూడనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్ చేస్తూ మాంసం విక్రయిస్తున్న చికెన్ దుకాణాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

# స్వచ్ఛతతోనే ఆరోగ్యకర సమాజం





- గాంధీజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు--2026 ప్రదానోత్సవం

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, అక్టోబర్ 2:**స్వచ్ఛతతోనే ఆరోగ్యకర సమాజాన్ని నిర్మించగలమని, మహాత్మా గాంధీ ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం రంపచోడవరం ఐటీడీఏ సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి గొర్లె భాస్కర్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు--2026 ప్రదానోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ లెజిస్లేటివ్ కమిటీ చైర్మన్, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొళ్ళ బొజ్జి రెడ్డి, జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సబ్ కలెక్టర్లు పృథ్వీరాజ్ కుమార్, సీహెచ్. నరేంద్ర పడాల్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.

### చెత్త వేసే ముందు ఒక్క క్షణం ఆలోచించాలి

ఈ సందర్భంగా కలెక్టర్ కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం, స్వేచ్ఛ లభించేందుకు మహాత్మా గాంధీతో పాటు ఎంతోమంది త్యాగధనులు చేసిన కృషిని స్మరించుకోవాలన్నారు. వారు కలలుగన్న భారతదేశాన్ని నిర్మించే బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందని తెలిపారు.గాంధీజీ బోధించిన విలువల్లో పరిశుభ్రత కూడా ముఖ్యమైనదని, స్వాతంత్ర్యంతో పాటు స్వచ్ఛతకు సమాన ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. 2014 నుంచి స్వచ్ఛ భారత్ కార్యక్రమం ప్రజలకు సుపరిచితమైందని, ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ భారత్, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు విజయవంతమవుతాయని చెప్పారు. స్వచ్ఛాంధ్ర--స్వర్ణాంధ్ర విజన్--2047 సాధించాలంటే గ్రామాలు, పట్టణాలు, పర్యాటక ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంతంలోని పర్యాటక ప్రదేశాలు, జలపాతాల వద్ద ప్లాస్టిక్, గాజు సీసాలు, ఇతర వ్యర్థాలను ఇష్టారీతిన పడేయడం వల్ల పర్యావరణంతో పాటు వన్యప్రాణులు, పశువులకు నష్టం కలుగుతోందన్నారు. చెత్తను పడేసే ముందు ఒక్క క్షణం ఆలోచించి, నిర్దేశిత చెత్తబుట్టల్లోనే వేయడం అలవాటుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే స్వచ్ఛమైన గాలి, సురక్షితమైన నీరు, ఆరోగ్యకరమైన ఆహారం అందుతాయని చెప్పారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నిల్వ నీటిలో దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని హెచ్చరించారు.

### నెలకో పర్యాటక ప్రాంతంలో శ్రమదానం

ఏజెన్సీ ప్రాంతంలోని పర్యాటక ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి నెల ఒక పర్యాటక ప్రాంతాన్ని ఎంపిక చేసి ఎమ్మెల్యే, జిల్లా అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యంతో శ్రమదానం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. చెత్త వేసిన తర్వాత తొలగించడం కంటే, చెత్త వేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించడం సులభమన్నారు.స్వచ్ఛత కేవలం ప్రభుత్వ శాఖల బాధ్యత కాదని, ప్రతి పౌరుడి బాధ్యతగా భావించినప్పుడే శాశ్వత ఫలితాలు సాధ్యమవుతాయని స్పష్టం చేశారు.

### స్వచ్ఛతలో జిల్లా మెరుగైన స్థానం

స్వచ్ఛత కార్యక్రమాల అమలులో పోలవరం జిల్లా గణనీయమైన పురోగతి సాధించిందని కలెక్టర్ తెలిపారు. ఆరు నెలల క్రితం వచ్చిన అభిప్రాయాల ప్రకారం జిల్లా 26వ స్థానంలో ఉండగా, అధికారులు, సిబ్బంది సమష్టి కృషితో ప్రస్తుతం 14వ స్థానానికి చేరిందన్నారు. జిల్లాలో ఘన వ్యర్థాల శుద్ధి కేంద్రాలను పునరుద్ధరించి పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు.

### స్వచ్ఛతను జీవిత విధానంగా మార్చాలి

రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొళ్ళ బొజ్జి రెడ్డి మాట్లాడుతూ గాంధీ జయంతి సందర్భంగా 'స్వచ్ఛతా హి సేవా' కార్యక్రమం నిర్వహించడం గొప్ప సందేశాన్ని ఇస్తోందన్నారు. గ్రామాలు, ఇళ్లు, కార్యాలయాలు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. మహాత్మా గాంధీతో పాటు మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి సేవలు, ఆశయాలను స్మరించుకుని వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.పరిశుభ్రత అలవాటును చిన్ననాటి నుంచే పిల్లల్లో పెంపొందించాలని, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమష్టిగా పనిచేయాలని కోరారు. ప్రజల భాగస్వామ్యంతో పోలవరం జిల్లాను స్వచ్ఛతలో అగ్రగామిగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.

### రంపచోడవరాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం

ఎస్టీ లెజిస్లేటివ్ కమిటీ చైర్మన్, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. పారిశుధ్యం, రహదారులు, మౌలిక వసతుల కల్పన తదితర అంశాల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని చెప్పారు.

ప్రతి దుకాణం, ఇంటి వద్ద చెత్తబుట్టలు ఏర్పాటు చేసుకుని వ్యర్థాలను వాటిలోనే వేయాలని ప్రజలకు సూచించారు. పారిశుధ్య నిర్వహణలో మెరుగైన సేవలు అందిస్తున్న వారికి స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు అందించడం అభినందనీయమన్నారు.

### 47 మందికి స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు

స్వచ్ఛత, పారిశుధ్య నిర్వహణ, వ్యర్థాల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాల్లో ప్రతిభ కనబరిచిన వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కలిపి మొత్తం 47 మందికి స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు అందజేసి ఘనంగా సత్కరించారు. వారికి సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందజేశారు.

రంపచోడవరం సబ్ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ చేసిన సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. నూతన పోలవరం జిల్లాను స్వచ్ఛ పోలవరం జిల్లాగా తీర్చిదిద్దే బాధ్యత అందరిపైనా ఉందన్నారు.చింతూరు సబ్ కలెక్టర్ సీహెచ్. నరేంద్ర పడాల్ మాట్లాడుతూ స్వచ్ఛత కోసం కృషి చేస్తున్న 47 మందిని గుర్తించి సత్కరించడం స్ఫూర్తిదాయకమన్నారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు గొర్లె సునీత మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో అంటువ్యాధుల వ్యాప్తిని నియంత్రించవచ్చని, జిల్లాలోని ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు సమష్టి కృషి అవసరమని తెలిపారు.

కార్యక్రమం అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు, అవార్డు గ్రహీతలు, సిబ్బంది స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. తమ ఇళ్లు, కార్యాలయాలు, గ్రామాలు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ బోర్డు డైరెక్టర్ షేక్ సుభాని, డిప్యూటీ డైరెక్టర్లు రుక్మండయ్య, సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు, జిల్లా పర్యాటక అధికారి జి. దాసు, ఐసీడీఎస్ పీడీ కె. ఉమా, ఏపీవో జనరల్ డీఎన్వీ రమణ, డీపీవో గొర్లె భాస్కర్, డివిజనల్ పంచాయతీ అధికారి ఎర్రంశెట్టి రాజు, డీఆర్డీఏ పీడీ డాక్టర్ దాసరి రత్నాకర్‌రావు, డ్వామా పీడీ రాంప్రసాద్, ఏజెన్సీ డీఈఓ వై. మల్లేశ్వరరావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి దేవదానం, పీహెచ్ఓ నరేంద్రకుమార్, డీసీహెచ్ఎస్ సాంబశివరావు, ఆసుపత్రుల సూపరింటెండెంట్లు సూర్యప్రకాశరావు, ప్రభాకర్‌రావు, ఈఈ ఐ. శ్రీనివాసరావు, సీపీఓ వెంకట్రావు, ఎంపీడీఓ ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీఓ హరిబాబు, ఉమ్మడి కూటమి నాయకులు పి. శ్రీనివాసరావు, కె. రాజ్‌కుమార్‌రెడ్డి, అడబాల బాపిరాజు, సిద్ధ వెంకన్నబాబు, మండల వ్యవసాయ శాఖ అధికారి కె. లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త చట్టాలపై అవగాహన



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, అక్టోబర్ 2;**
ప్రతి ఒక్కరు కొత్త చట్టాలపై అవగాహన కలిగి ఉండి వాటి ప్రాముఖ్యతను తెలుసుకోవాలని జీలుగుమిల్లి సిఐ బి యాదగిరి సూచించారు. శుక్రవారం గాంధీ జయంతి సందర్భంగా స్వర్ణ వారి గూడెం గ్రామంలో కొత్త చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి.ఎన్.ఎస్, బి ఎన్ ఎస్ ఎస్ చట్టాలు గురించి తెలుసుకోవలసిన ఆవశ్యకత ఉందని అన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అదేవిధంగా రహదారి నియమ నిబంధనలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వి క్రాంతి కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేంద్ర ఎన్నికల కమిషనర్ ను తొలగించాలి...కాంగ్రెస్.



ఎటపాక: పెన్ పవర్, : కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను పదవి నుండి తొలగించాలి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నక్క వెంకన్న గురువారం పత్రిక ప్రకటన లో డిమాండ్ చేశారు.భారత ఎన్నికల కమిషన్ ను చిన్నాభిన్నం చేసి ఎన్నికల వ్యవస్థకు చెడ్డ పేరు తెచ్చిన అటువంటి వ్యక్తి పదవి లో కొనసాగే హక్కు లేదు అని అన్నారు.ప్రజాస్వామ్య దేశం లో ఓటు హక్కు చాలా విలువైనది అని సామాన్య ప్రజలకు ఓటు హక్కు ఒక ఆయుధం అని అటువంటి ఓటు హక్కును నిరదరంగా తొలగించడం చాలా దారుణం అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా స్వామ్య దేశం లో ప్రతి పౌరుడి ఓటు హక్కు కాపాడవలసిన కమిషన్ రాజ్యాంగ బద్ధమైన పదవి లో ఉండి ఇలా ఇష్టానుసారంగా చేయడం చాలా దుర్మార్గమైన చర్య అని దుయ్యబట్టారు. భారత రాష్ట్రపతి చోక్యం చేసుకొని నిస్వార్థం తో నిష్పక్షపాతంగా రాజ్యాంగం పట్ల గౌరవం ఉన్న వ్యక్తి నీ ఇటువంటి పదవి లో ఉండేలా చూడాలి అని ఆయన కోరారు.

## నెల్లి పాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షురాలిగా షేక్ .ఆశాబి ఏకగ్రీవ ఎన్నిక



ప్రాథమిక పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గా గద్దల ప్రవీణ్.

**ఎటపాక: పెన్ పవర్,** అక్టోబర్ 2మండల పరిధిలోని నెల్లిపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేరెంట్స్ కమిటీ ఎన్నికలు గురువారం ఏకగ్రీవంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో పాఠశాల కమిటీ అధ్యక్షురాలిగా షేక్ ఆశాబి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు ఆమెను అభినందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కిలారి వెంకన్న, తెలుగు యువత నాయకులు నలజాల.శ్రీకాంత్ యూనిట్ ఇంచార్జ్ ఏలూరి.వెంకటేశ్వర రావు,ఎటపాక మండల మాజీ అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు, నాయకులు బోల.వెంకన్న,తెలుగుదేశం నాయకులు పాల్గొని, నూతన అధ్యక్షురాలికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం షేక్ ఆశాబి మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తానని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను పాఠశాలకు తీసుకువస్తానని తెలిపారు. ప్రాథమిక పాఠశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడిగా గద్దల ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఎన్నికల్లో తల్లిదండ్రులందరూ ఏకతాటిపై నిలిచి గద్దల ప్రసాద్ ను అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గద్దల ప్రసాద్ పాఠశాల అభివృద్ధికి తోడ్పడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేస్తానని అన్నారు.

## జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టాలు రూపొందించాలి

మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి

కలెక్టర్‌కు ఏపీయూడబ్ల్యూజే వినతి

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, అక్టోబరు 2:**జర్నలిస్టులు, మీడియా సంస్థల రక్షణకు ప్రత్యేక చట్టాలను రూపొందించాలని ఏపీయూడబ్ల్యూజే పోలవరం జిల్లా అధ్యక్షుడు మాసినేని చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జయంతి, జాతీయ వర్కింగ్ జర్నలిస్టుల కోర్కెల దినాన్ని పురస్కరించుకుని శుక్రవారం రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కె. దినేష్‌కుమార్‌ను వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ నాయకులు, సభ్యులు కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులు, మీడియా సంస్థలకు సంబంధించి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. జర్నలిస్టుల హక్కులను పరిరక్షించేందుకు మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయడంతో పాటు వర్కింగ్ జర్నలిస్టుల చట్టబద్ధమైన హక్కులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.మీడియా ఉద్యోగుల కోసం నూతన వేజ్ బోర్డును ఏర్పాటు చేయాలని, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ప్రమాద బీమా పథకాన్ని పునరుద్ధరించాలని కోరారు. వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ సక్రమంగా అమలయ్యేలా జర్నలిస్టు ప్రతినిధులతో పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ పథకాన్ని రాష్ట్రంలో వెంటనే పునఃప్రారంభించాలని కోరారు.ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, ఉద్యోగ



విరమణ చేసిన సీనియర్ పాత్రికేయులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరారు. గతంలో అమల్లో ఉన్న విధంగా జర్నలిస్టులకు రైల్వే ప్రయాణాల్లో 50 శాతం రాయితీ సదుపాయాన్ని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు.

### రంపచోడవరంలో ప్రెస్ భవన్‌కు స్థలం

రంపచోడవరంలో ప్రెస్ భవన్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కలెక్టర్ కె. దినేష్‌కుమార్‌ను కోరగా, ఆయన సానుకూలంగా స్పందించినట్లు యూనియన్ నాయకులు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సత్యనారాయణమూర్తి, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు వీరబాబు, చింతూరు డివిజన్ అధ్యక్షుడు సౌకత్ అలీ, జిల్లా ఉపాధ్యక్షుడు బాలనారాయణ, నాయకులు ఉదయ్, శివప్రసాద్, ప్రసన్న, రాజేష్‌రెడ్డి, జీవన్‌కుమార్, పసల పద్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ ఆశయాలను ఆచరించాలి- ఆర్డీవో ఆనందరావు



**కొవ్వూరు, పెన్ పవర్, అక్టోబర్ 2:** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం కొవ్వూరు ఆర్డీవో కార్యాలయం ఆవరణలోని గాంధీజీ విగ్రహానికి రెవెన్యూ డివిజనల్ అధికారి కె.ఆనందరావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన అహింస, సత్యం, స్వచ్ఛత, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని అన్నారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛ సమాజ నిర్మాణానికి ప్రజలు, అధికారులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. స్వచ్ఛతను వ్యక్తిగత బాధ్యతగా భావించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 30 కేజీల గంజాయి స్వాధీనం...

## అంతర్రాష్ట్ర ముఠాలోని ఆరుగురు అరెస్ట్.. వాహనాలు, మొబైల్ ఫోన్లు సీజ్...





**అడ్డతీగల, పెన్ పవర్, అక్టోబర్ 02;**అడ్డతీగల మండలం వేటమామిడి శివారులో అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టును పోలీసులు ఛేదించారు. సీఐ ఎం. గజేంద్ర కుమార్, ఈగల్ టీమ్ పర్యవేక్షణలో ఎస్ఐ బి. వినోద్ సిబ్బందితో కలిసి నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో 30 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ. 1.50 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. అక్టోబర్ 1న మధ్యాహ్నం వేటమామిడి శివారులోని జీడిమామిడి తోట పక్క రహదారిపై గంజాయి అక్రమ రవాణా జరుగుతోందన్న సమాచారం మేరకు పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఎన్‌డీపీఎస్ చట్ట నిబంధనల ప్రకారం గెజిటెడ్ అధికారి, అడ్డతీగల తహసీల్దార్ కె. తేజస్విని, వీఆర్వో బెత్తం శిరీష, వీఆర్ఐ అరగాటి వెంకటరెడ్డి సమక్షంలో తనిఖీలు నిర్వహించారు. వై.రామవరం వైపు నుంచి రెండు ద్విచక్ర వాహనాలు, హ్యుందాయ్ ఆరా కారులో వచ్చిన వ్యక్తులు పోలీసులను గమనించి వెనక్కి తిరిగి పరారయ్యేందుకు ప్రయత్నించగా, పోలీసులు అప్రమత్తమై వారిని చుట్టుముట్టి అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో అరవింద్ అనే వ్యక్తి బ్యాగును వదిలి అటవీ ప్రాంతంలోకి పరారైనట్లు పోలీసులు తెలిపారు. శుక్రవారం రంపచోడవరం డి.ఎస్.పి అఫ్రూఫ్ అలీ విలేకరుల సమావేశం నిర్వహించి తెలిపిన వివరాల ప్రకారం అరెస్టయిన వారిలో బెంగళూరుకు చెందిన సునీల్ కృష్ణ (30), భరత్ పుష్పరాజ్ (28), గురుప్రసాద్ రాము (34), కృష్ణా జిల్లాకు చెందిన చెల్లి సుభాష్ మణికంట (23), షేక్ షాయిదా (25), నాందేటి సందేశ్ (18) ఉన్నారు. ప్రాథమిక విచారణలో ధారకొండ పరిసర ప్రాంతాల్లో మున్నా అనే వ్యక్తి వద్ద 30 కేజీల గంజాయిని రూ. 30 వేలకుగాను కొనుగోలు చేసి, బెంగళూరు, విజయవాడ తదితర ప్రాంతాల్లో అధిక ధరలకు విక్రయించేందుకు తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించినట్లు తెలిపారు. పోలీసులు నిందితుల నుంచి 5 కేజీల చొప్పున ప్యాక్ చేసిన ఆరు ప్యాకెట్లలో మొత్తం 30 కేజీల గంజాయి, కర్ణాటక రిజిస్ట్రేషన్ గల హ్యుందాయ్ ఆరా కారు, బజాజ్ పల్సర్ 220 సీసీ, కేటీఎం డ్యూక్ 125 సీసీ ద్విచక్ర వాహనాలు, నాలుగు స్మార్ట్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. సంఘటనా స్థలంలో పంచనామా నిర్వహించి గంజాయిని సీజ్ చేసిన పోలీసులు, ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టయిన నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. పరారీలో ఉన్న అరవింద్, ధారకొండ రాళ్లగడ్డకు చెందిన మున్నా కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు.

## గాంధీజీ ఆశయాలను ఆచరించాలి

### బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా 157వ జయంతి వేడుకలు





**గంగవరం, పెన్ పవర్, అక్టోబర్ 2:** జాతిపిత మహాత్మా గాంధీజీ 157వ జయంతి వేడుకలను పురస్కరించుకుని గంగవరం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీజీ చిత్రపటానికి కూటమి నాయకులు, పాఠశాల సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. గాంధీజీ బోధించిన సత్యం, అహింస, పరిశుభ్రత, సేవాభావం వంటి విలువలను విద్యార్థులు జీవితంలో ఆచరించాలని సూచించారు. కార్యక్రమంలో గంగవరం మండల కూటమి టీడీపీ అధ్యక్షుడు పల్లాల వెంకటరెడ్డి, జనసేన మండల అధ్యక్షుడు కుంజం సిద్దు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజం వెంకటేశ్వర్లు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కనిగిరి సుభాష్, మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ, మాజీ ఎంపీటీసీ కోసు బుల్లియమ్మ, బూత్ ఇన్‌చార్జి సారపు సత్యవేణి, వీరభత్తుల రాజేంద్రప్రసాద్, జనసేన నాయకులు గవరాజు, సునీల్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సత్యవతి, వార్డెన్ లావణ్య, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో సేవా సంకల్ప అభియాన్



**చింతూరు పెన్ పవర్ అక్టోబర్ 2:** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని బీజేపీ ఆధ్వర్యంలో సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా శుక్రవారం కొత్తపల్లి పంచాయతీ వేములరాయ్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర మాజీ కార్యదర్శి బట్ట సుప్రజ, బీజేపీ చింతూరు మండల అధ్యక్షులు బట్ట లక్ష్మయ్య రాజు, పైదా సుబ్బయ్య, పైదా నరేష్, పైదా సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుప్రజ మాట్లాడుతూ పరిశుభ్రమైన పర్యావరణం ఆరోగ్యకరమైన సమాజం లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు.

## గాంధీజీ ఆశయాల సాధన సమష్టి బాధ్యత





- మహాత్మునికి నివాళులర్పించిన ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి
- పల్లె పండుగతో మౌలిక వసతుల అభివృద్ధికి బాటలు

**గంగవరం /రాజవొమ్మంగి, పెన్ పవర్, అక్టోబర్ 2:**జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులర్పించడం యావత్తు జాతి సమష్టి బాధ్యత అని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. గాంధీజీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం రాజవొమ్మంగి మండలం గడువోకుర్తి పంచాయతీ పరిధిలోని చీడిపాలెం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యం, అహింస, స్వచ్ఛత, గ్రామ స్వరాజ్యం, సేవాభావం వంటి గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. సర్వమత సమ్మేళనం, సామాజిక సమానత్వం కోసం గాంధీజీ చూపిన మార్గం నేటికీ ఆదర్శప్రాయమన్నారు. స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన గ్రామాల నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని తెలిపారు.

**మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత**

చీడిపాలెంలో నిర్వహించిన 'సేవా సంకల్ప్ అభియాన్--సేవా మేరా యోగ్‌దాన్' కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మొక్కలు నాటారు. నాటిన మొక్కలను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని ఆమె సూచించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాల అభివృద్ధికి ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. పల్లె పండుగ కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి బాటలు వేయవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు అవసరమైన సౌకర్యాలను కల్పించడంతో పాటు గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యాన్ని మరింత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గాంధీజీ ఆశయాల స్ఫూర్తితో ప్రజాసేవ, పర్యావరణ పరిరక్షణ, గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, సీనియర్ టీడీపీ నాయకులు గణజాల తాతారావు, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి గంగాధర్, బారంగి అనుదీప్, చెక్కా పండుబాబు, ఎలిశెట్టి అప్పలరాజు, గడువోకుర్తి పంచాయతీ నాయకులు ముర్ల వీరబాబు, చలుమర్తి బన్ను, రెడ్డి వెంకటరమణ, పడాల కాటమరాజు, సూరిశెట్టి సురేష్, వాడపల్లి గంగరాజు, చెక్కా లోవరాజు, ఏపీవో శ్రీనివాస్, పంచాయతీ ప్రత్యేక అధికారి సత్యనారాయణదొర, పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో, సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి మరియు స్వచ్ఛత హి సేవ వేడుకలు.





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. అక్టోబర్ 02.**తాడేపల్లిగూడెం పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎం. యేసుబాబు ఆధ్వర్యం లో గాంధీ జయంతి మరియు స్వచ్ఛత హి సేవ – 2026 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ హాజరై మహాత్మా గాంధీ మరియు లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు బహుమతుల ప్రధానంస్వచ్ఛత హి సేవ లో భాగంగా మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా మెమెంటోలు, సర్టిఫికెట్లతో పాటు ఎమ్మెల్యే తన సొంత నిధులతో నగదు పారితోషికాన్ని అందజేశారు.అదేవిధంగా స్వచ్ఛత హి సేవ పై నిర్వహించిన డిబేట్ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కూడా మెమెంటో, సర్టిఫికెట్ తో పాటు లిఉత్తమ ప్రసంగానికి రూ. 1000/-, ద్వితీయ ప్రసంగానికి రూ. 500/- నగదు బహుమతిని ఎమ్మెల్యే అందించారు.

**సిబ్బందికి సత్కారం:**

అంతేకాకుండా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన పురపాలక సిబ్బందిని కూడా ఈ సందర్భంగా మెమెంటోలు మరియు సర్టిఫికెట్లతో సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే దేశానికి గాంధీజీ చేసిన సేవలను స్మరించుకుంటూ స్వచ్ఛతపై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ డి భవాని బాబు, మున్సిపల్ ఇంజనీర్ వై వెంకటరమణ, రెవిన్యూ ఆఫీసర్ పి ప్రసాద్ రావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ జి సీతారాం, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ హరీష్, సానిటేషన్ సూపర్వైజర్ సోమేశ్వరరావు, మున్సిపల్ అధికారులు, పురపాలక సిబ్బంది, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాలను ఆచరించి సత్యం, అహింస, శాంతి మార్గాల్లో యువత పయనించాలి

ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి. దినేష్ శంకర్‌రెడ్డి





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. అక్టోబర్ 2 :**మహాత్మాగాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి. దినేష్ శంకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని ఏపీ నిట్ డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రాంగణంలోని తూర్పు ముఖద్వారం వద్ద ఉన్న గాంధీజీ విగ్రహం వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డాక్టర్ పి. దినేష్ శంకర్‌రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో మహాత్మాగాంధీజీ పోషించిన పాత్ర చిరస్మరణీయమన్నారు. సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత వంటి గాంధీజీ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.విద్యార్థులు కేవలం విద్య, సాంకేతిక పరిజ్ఞానానికే పరిమితం కాకుండా నైతిక విలువలను అలవర్చుకోవాలన్నారు. సమాజం పట్ల బాధ్యత, దేశం పట్ల గౌరవం, పరిసరాల పరిశుభ్రత వంటి అంశాల్లో ప్రతి ఒక్కరూ చైతన్యంతో వ్యవహరించాలన్నారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి యువత తమ వంతు కృషి చేయాలని వివరించారు. ముందుగా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి అసోసియేట్ డీన్, ఆచార్యులు డాక్టర్ శీనివాసన్ కో ఆర్డినేటర్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డీన్ లు డాక్టర్ వి.సందీప్, డాక్టర్ జీబి వీరేష్ కుమార్, ఆచార్యులు డాక్టర్ రాముడు, సాస్ అసిస్టెంట్లు సంధ్యారాణి, సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగాలను స్ఫూర్తిగా ముందుకు సాగాలి... గాంధీజీ, లాల్ బహుదూర్శాస్త్రి జయంతి వేడుకలు.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. అక్టోబర్ 2.**దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగాలని బిజెపి నేతలు పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీజీ, దివంగత ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా బిజెపి తాడేపల్లిగూడెం పట్టణ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమానికి పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీను అధ్యక్షత వహించారు. తొలుత గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈతకోట తాతాజీ మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ, దివంగత మనది ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ల స్ఫూర్తితో ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. గాంధీజీ అహింస సిద్ధాంతాన్ని అనుసరిస్తూ, లాల్ బహదూర్ శాస్త్రి జై జవాన్ జై కిసాన్ నినాదానికి అనుగుణంగా అనేక కార్యక్రమాలు రూపకల్పన చేసి అమలు చేస్తున్నారని కొనియాడారు. దేశంలో పరిపాలన సంస్కరణ లు సందర్భంగా ఎటువంటి హింసకు తావు లేకుండా అమలు చేస్తున్నారని కొనియాడారు. గాంధీజీ, లాల్ బహుదూర్ శాస్త్రి అలా సిద్ధాంతాలకు అనుగుణంగా అందరూ ముందుకు సాగాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బిజెపి బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కాంచుమర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి శాస్త్రి సిద్ధాంతాలు అమలు తోనే దేశాభివృద్ధి సుద్యమన్నారు. వారి త్యాగస్ఫూర్తిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని నడవాలన్నారు. మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి ల శాంతి, కరుణ, సాహసం సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన సాగిస్తూ వికసిత్ భారత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఆ మహనీయుల మార్గంలో నడవడమే నిజమైన నివాళిని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్యాల రాంబాబు, పడాల కావ్య రెడ్డి, కార్యదర్శి కసిరెడ్డి నాగదుర్గ,ఓ బిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మారిశెట్టి నరసింహ మూర్తి,మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు తాడాల సూర్యకుమారి,మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు గోకా మహా లక్ష్మి,ఎస్సి మోర్చా జిల్లా నాయకులు వి ఆర్ వి ఎల్. నారాయణ,జిల్లా కార్యవర్గ సభ్యులు రామగాని సత్యనారాయణ, గంట వెంకట లక్ష్మి, ఓ బి సి జిల్లా నాయకులు ఇమ్మంది బెనర్జీ, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు గోకా మహాలక్ష్మి, ప్రధాన కార్యదర్శి సన్నిధి లక్ష్మి దుర్గ, కర్రి విజయకుమారి, వన్నెంరెడ్డి నవీన్, సీతాళం విజయకుమార్ పిన్నింటి రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# సత్యం,అహింస,శాంతికి మరోపేరే గాంధీజీ

వడ్డి రఘురామ్ నాయుడు





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. అక్టోబర్ 02:**పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాడేపల్లిగూడెం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి వడ్డి రఘురామ్ నాయుడు పాల్గొని మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తూ ఆయన దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వడ్డి రఘురామ్ నాయుడు మాట్లాడుతూ సత్యం, అహింస, శాంతి ఈ మూడు సిద్ధాంతాలను ఆయుధాలుగా చేసుకుని దేశ స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుకు నడిపించిన మహానుభావుడు మహాత్మాగాంధీ అని కొనియాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన పోరాటం, ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకువచ్చిన ఆయన నాయకత్వం, అహింసా మార్గంలో సాగించిన ఉద్యమం, భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని గుర్తుచేశారు. గాంధీజీ చూపిన మార్గం, సమాజంలో శాంతి, ఐక్యత, సత్యనిష్ఠకు ప్రాధాన్యతనిచ్చేలా ప్రజలకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య భారత నిర్మాణంలో మహాత్మాగాంధీ పాత్ర చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు, ఆయన సిద్ధాంతాలు తరతరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. ఇదే స్ఫూర్తితో గాంధీ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ తాడేపల్లిగూడెం వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి





- పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి
- సంక్షేమ పథకాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్

**గంగవరం, పెన్ పవర్, అక్టోబరు 2:**అంగన్వాడీ వర్కర్లకు నెలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలు, పారితోషికాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గంగవరంలో నిరసన చేపట్టారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అంగన్వాడీ ప్రాజెక్ట్ లీడర్ కే. రాణి ఆధ్వర్యంలో శుక్రవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి వినతిపత్రం సమర్పించి, అంగన్వాడీ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారి సేవలకు తగిన పారితోషికం అందడం లేదని పేర్కొన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, కుటుంబ అవసరాలను దృష్టిలో ఉంచుకుని కనీస వేతనాన్ని రూ.26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అంగన్వాడి వర్కర్లు, వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కల్పించాలని కోరారు. ఇప్పటికే చేసిన సేవలకు సంబంధించిన పెండింగ్ వేతనాలు, పారితోషికాలను తక్షణమే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. బకాయిలు సకాలంలో అందకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు.

**గ్రాట్యుటీ ప్రయోజనాలు కల్పించాలి**

అర్హత కలిగిన కార్యకర్తలకు గ్రాట్యుటీ చట్టం ద్వారా లభించే ప్రయోజనాలను అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. పదవీ విరమణ సమయంలో తగిన ఆర్థిక ప్రయోజనాలు కల్పించడంతో పాటు, దీర్ఘకాలంగా అందిస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా కార్మికులు, ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని, తమ న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి త్వరితగతిన పరిష్కారం చూపాలని అంగన్వాడీ కార్యకర్తలు కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ప్రాజెక్ట్ లీడర్ కే. రాణితో పాటు జి. వెంకయ్యమ్మ, సిరి లక్ష్మి, పి. లక్ష్మీదేవి, పి. శిరీష, కే. సోమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్ స్ట్రిప్ట్ వాకర్స్ అసోసియేషన్ 21వ వార్షికోత్సవ వేడుకలు.







**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. అక్టోబర్ 02.**తాడేపల్లిగూడెం శశి కాలేజ్ సమీపంలోని ఎయిర్ స్ట్రిప్ట్ వాకర్స్ అసోసియేషన్ భవనంలో నిర్వహించిన అసోసియేషన్ 21వ వార్షికోత్సవ వేడుకల్లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమనికి తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే ఽ ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనశైలికి నడక ఎంతో అవసరం --- ఆరోగ్యమే మహాభాగ్యం పత్తి రోజు నడక నడవటం అన్నారు. వివిధ కార్యక్రమాలు, క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ కనబరిచిన సభ్యులకు షీల్డులు, అవార్డులను ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి అందజేసి అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఎయిర్ స్ట్రిప్ట్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, నిర్వాహకులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# వీబీజీ రామ్‌జీ పనుల్లో కూలీ మృతి



**పనిచేస్తూ గుండెపోటుతో మృతి**

**బాధిత కుటుంబానికి పరిహారం అందించేందుకు చర్యలు**

**గంగవరం, పెన్ పవర్ అక్టోబర్ 2:** మండలంలోనిజియ్యంపాలెం గ్రామంలో వీబీజీ రామ్‌జీ (ఉపాధి హామీ )పథకం పనుల్లో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కారం అయ్యప్పదొర (జాబ్‌కార్డు నం. 45/010076) పనుల్లో పాల్గొంటుండగా అకస్మాత్తుగా గుండెపోటుకు గురై మృతి చెందినట్లు ఎంపీడీవో లక్ష్మణరావు తెలిపారు. పనిచేస్తున్న సమయంలో అయ్యప్పదొరకు గుండెపోటు రావడంతో సహచరులు వెంటనే స్పందించినప్పటికీ అప్పటికే మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరపున నిబంధనల ప్రకారం అందాల్సిన పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో లక్ష్మణరావు తెలిపారు. బాధిత కుటుంబానికి అవసరమైన సహాయాన్ని అందించేందుకు సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తామని పేర్కొన్నారు. అయ్యప్పదొర మృతితో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ప్రభుత్వం నుంచి త్వరితగతిన పరిహారం అందించి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## తాడేపల్లిగూడెం డైమండ్స్ వనిత లయన్స్ క్లబ్ కేన్సర్ అవగాహనాశిబిరం.







**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. అక్టోబర్ 02.**కెన్సర్ పై బాలికల కు అవగాహనఅవసరం

అని వనిత లయన్స్ క్లబ్ జాయింట్ ట్రెజరర్ పళ్ళా వఝుల లక్ష్మి లలిత అన్నారు. 316జి లయన్స్ జిల్లాగవర్నర్ లయన్ డాక్టర్ దశక సుబ్బారావు పిలుపు మేరకు రీజయన్ చైర్ పర్సన్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణం రాజు పర్యవేక్షణ లో కడియద్ద హైస్కులు లో డైమండ్స్ లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షురాలు లయన్ కొత్త సుభద్ర అధ్యక్షతన కేన్సర్ అవగాహన కార్యక్రమం చే పట్టారు. కేన్సర్ అనగానే చాలా మంది మరణ శాసనంలా భయపడుతుంటారు. కానీ ఇది పూర్తిగా అబద్ధం. క్యాన్సర్ అనేది అంటువ్యాధి కాదు. ఇది ఒకరి నుంచి మరొకరికిస్పర్శ ద్వారా లేదా గాలి ద్వారా అస్సలు రాదు. క్యాన్సర్ అంటే శరీరంలో కణాలు అసాధారణంగా మరియు అనియంత్రితంగా పెరగడం. సరైన సమయంలో గుర్తిస్తే చాలా రకాల క్యాన్సర్లకు విజయవంతంగా చికిత్స చేయవచ్చు. ప్రారంభ దశలో గుర్తింపు (ఎర్లీ డిటెక్షన్ ) ప్రాణాలను కాపాడుతుంది. అని బాలికలు మీ ఆరోగ్య పరిస్థితి కుటుంబ సభ్యులు కు ఉపాధ్యాయినిలకు తెలియ పర్చాలని వైద్యులు ని సంప్రదించాలని ప్రతి విషయం పై అవగాహన అవసరం అని అన్నారు. పల్లావఝుల శ్రీరామకృష్ణశర్మ లక్ష్మి లలిత సహకారం తో డైమండ్స్. వనిత లయన్స్ క్లబ్స్ తరుపున కేన్సర్ రహిత సానిటరీ ప్యాడ్స్ ను బాలకలకు అందించారు. పింక్ ఫ్రైడే లో భాగంగా ఆరోగ్యఅవగాహన కార్యక్రమం లో లయన్ నాగలక్ష్మి కొత్త ఉమా మహేశ్వరీ మాట్లాడారు. కౌమారదశ పై గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై బ్రెస్ట్ కేన్సరు. పై అవగాహన అవసరం ఉందని వివిధ తరగతులు లో వివరించారు. ఈ కార్యక్రమం లో వనిత లయన్స్ క్లబ్ సభ్యులు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అడ్డతీగల మండలంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు..






**అడ్డతీగల, పెన్ పవర్, అక్టోబర్ 02;** స్థానిక గాంధీ బొమ్మ సెంటర్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మరియు పిసిసి డెలిగేట్ దంగేటి. సత్తిబాబు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వాలు చేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు కూటమి నాయకులు బిజెపి రాష్ట్ర కార్యదర్శి స్వప్న కుమారి , ఎక్స్ ఎంపీపీ అన్నం. సత్తిబాబు , ఎక్స్ ఎంపిటిసి ఆదిలక్ష్మి , ఎక్స్ మండల అధ్యక్షుడు వంక సతీష్ , లక్ష్మీ ,మండల తెలుగు యువత అధ్యక్షులు రాజా , ఆర్యవైశ్య సంఘ కార్యదర్శి కాళ్ళ. లక్ష్మణ , ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు దేవత. కృష్ణ పాల్గొని గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు .స్వప్న కుమారి మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించి ఉప్పు సత్యాగ్రహం చేసి భారతదేశాన్ని ఒక తాటిపై నడిపించిన ఘనుడు మహాత్మా గాంధీ అని అన్నారు. దంగేటి. సత్తిబాబు మాట్లాడుతూ గాంధీజీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎస్. రమణ, భాస్కర్ పాల్గొన్నారు. భీముడు పాక లు పంచాయతీలో అడ్డతీగల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రమణారెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ స్వతంత్ర పోరాటానికి ఊపిరి పోసి దేశానికి ఎనలేని సేవలు అందించారని ఆయన అన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని రమణారెడ్డి అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణ లో భాగంగా మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ ఒక్క మొక్క నాటితే భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన ఆరోగ్యాన్ని అందించినవారు అవుతామని రమణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మాజీ మండల అధ్యక్షులు వంకా. సతీష్ గౌడ్, విశ్వాస రెడ్డి , చెల్లారావు, సింగోజి . శ్రీను, చదువు. రామకృష్ణ, కూటమి నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సత్యం, అహింస, స్వచ్ఛతే గాంధీజీ చూపిన మార్గం




- గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి
- ఎంపీడీవో వై. లక్ష్మణరావు

**గంగవరం, పెన్ పవర్, అక్టోబరు 2:**సత్యం, అహింస, స్వచ్ఛత, సేవా మార్గాలను ప్రతి ఒక్కరూ ఆచరించడమే మహాత్మా గాంధీజీకి అందించే నిజమైన నివాళి అని గంగవరం మండల అభివృద్ధి అధికారి, గంగవరం సచివాలయ ప్రత్యేక అధికారి వై. లక్ష్మణరావు అన్నారు. గాంధీజీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం గంగవరం గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామసభలో గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలుపై చర్చించారు.ఎంపీడీవో లక్ష్మణరావు మాట్లాడుతూ గాంధీజీ చూపిన సత్యం, అహింసా మార్గాలు నేటి సమాజానికి కూడా ఎంతో ఆదర్శప్రాయమన్నారు. గ్రామాల్లో స్వచ్ఛతను పాటించడంతో పాటు పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, గ్రామసభల ద్వారా ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.సమాజంలో శాంతి, సోదరభావం, ఐక్యతను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ, మాజీ ఎంపీటీసీ కోసు బుల్లియమ్మ, మాజీ సర్పంచులు కలుముల అక్కమ్మ, మడకం బాబురావు, తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ కార్యదర్శి వీరావతుల రాజేంద్రప్రసాద్, పీసా కార్యదర్శి పిల్ల చిన్ని బాబు, మాజీ ఉపసర్పంచ్ పరదా వెంకటేశ్వర్లు, సచివాలయ కార్యదర్శి గోపీనాథ్ కృష్ణ, ఏపీఎం అప్పలకొండ, ఉపాధి హామీ పథకం సిబ్బంది, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి




- అంబేద్కర్ సెంటర్ వద్ద సీపీఎం సత్యాగ్రహ నిరసన
- ఓటర్ల జాబితాలో తొలగించిన పేర్లను పునరుద్ధరించాలని డిమాండ్

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, అక్టోబరు 2:**ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు కాపాడాలనే డిమాండ్లతో సీపీఎం ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రంపచోడవరంలో ర్యాలీ, సత్యాగ్రహ నిరసన నిర్వహించారు. సీపీఎం కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు నాయకులు, కార్యకర్తలు ర్యాలీ చేపట్టారు. అనంతరం గాంధీ జయంతిని పురస్కరించుకుని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సీపీఎం ప్రాంతీయ కమిటీ కన్వీనర్ మట్ల వాణిశ్రీ మాట్లాడుతూ ఓటు హక్కును పరిరక్షించేందుకు ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో తొలగించబడినట్లు పేర్కొంటున్న ఓటర్ల పేర్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ఆమె కోరారు.దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కుకు అత్యంత ప్రాధాన్యం ఉందని, అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు ఉండేలా ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని వాణిశ్రీ అన్నారు. ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపు, చేర్పులపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలని డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాల ప్రత్యేక సవరణలో భారీ సంఖ్యలో పేర్లు ముసాయిదా జాబితాల నుంచి తొలగించబడిన అంశంపై రాజకీయ పార్టీలు, పౌర సమాజ సంస్థలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఎన్నికల సంఘం మాత్రం అర్హులైనప్పటికీ జాబితాలో చోటు దక్కని ఓటర్లను గుర్తించి తిరిగి నమోదు చేసేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఈత్తపల్లి సత్యనారాయణరెడ్డి, ఈపల్లి సిరిమల్లెరెడ్డి, కత్తుల గంగిరెడ్డి, బట్ట మల్లిరెడ్డి, బట్ట ముత్యాలరెడ్డి, కత్తుల ముత్యాలరెడ్డి, బచ్చుల చిన్నారెడ్డి, బట్ట లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ ఆంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యంగా కూటమి ప్రభుత్వం





### రాజవొమ్మంగిలో స్వచ్ఛ రథం ప్రారంభం

### అంగన్వాడీ వర్కర్లకు యూనిఫామ్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి

**గంగవరం /రాజవొమ్మంగి, పెన్ పవర్, అక్టోబరు 2:**స్వర్ణ ఆంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం రాజవొమ్మంగి సచివాలయం వద్ద ఎంపీడీవో లోకుల యాదగిరేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆమె స్వచ్ఛ రథాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో పొడి చెత్తను సేకరించి, దాని బరువుకు అనుగుణంగా ప్రజలకు అవసరమైన వస్తువులను అందించే విధంగా స్వచ్ఛ రథం పనిచేస్తుందన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో స్వచ్ఛ రథం తిరుగుతుందని తెలిపారు. ఇనుము, పేపర్లు, పుస్తకాలు, అట్టపెట్టెలు, ప్లాస్టిక్, గాజు బాటిళ్లు, స్టీల్, అల్యూమినియం తదితర వ్యర్థాలను సేకరిస్తారని వివరించారు. నిర్ణీత ధరల ప్రకారం సబ్బులు, షాంపూలు, పంచదార తదితర 17 రకాల వస్తువులను ప్రజలకు అందజేస్తారని చెప్పారు. స్వచ్ఛ ఆంధ్ర లక్ష్య సాధనకు ప్రజలు సహకరించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు.

**అంగన్వాడీ వర్కర్లకు యూనిఫామ్ పంపిణీ**

రాజవొమ్మంగి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ వర్కర్లకు ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. ప్రాజెక్టు పరిధిలోని 103 అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న వర్కర్లు, హెల్పర్లకు ఒక్కొక్కరికి రెండు యూనిఫామ్‌లను ప్రభుత్వం అందించిందన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "అంగన్వాడీ అంటే నా కుటుంబం" అని అన్నారు. తాను అంగన్వాడీ వర్కర్‌గా పనిచేసి ఎమ్మెల్యేగా ఎన్నిక కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. అంగన్వాడీ ఉద్యోగులు, వర్కర్లు, హెల్పర్లకు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా వట్టిగడ్డ క్యాంపు కార్యాలయానికి వచ్చి తన దృష్టికి తీసుకురావచ్చని చెప్పారు.కార్యక్రమంలో ఎంపీడీవో లోకుల యాదగిరేశ్వరరావు, మండల టీడీపీ అధ్యక్షుడు, ఏపీఐఐసీ డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, సొసైటీ చైర్మన్ ముప్పన కేశవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, ముప్పన సావిత్రి, సీడీపీఓ అనంతలక్ష్మి, ఈఓపీఆర్డీ విజయ్‌కుమార్, గ్రామ వార్డు సచివాలయ అధికారి పైడిరాజు, పంచాయతీ అభివృద్ధి అధికారి పి.చరణ్, అంగన్వాడీ వర్కర్లు, సచివాలయ ఉద్యోగులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# హత్య కేసులో ముద్దాయి అరెస్ట్




**జీలుగుమిల్లి, పెన్ పవర్, అక్టోబర్ 2 ;** దర్భ గూడెం గ్రామంలో సెప్టెంబర్ 29వ తేదీన పిల్లెం వెంకయ్య హత్యకు గురయ్యాడు. ఆ హత్యకు కారణం వివాహేతర సంబంధమే అని జీలుగుమిల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి యాదగిరి తెలిపారు. శుక్రవారం జీలుగుమిల్లి పోలీస్టేషన్లో నిర్వహించిన పాత్రికే సమావేశంలో ముద్దాయి బొమ్మ అజయ్ కుమార్ ను హాజరు పరిచి సమావేశం నిర్వహించారు. తన తల్లితో మృతుడు అనేక సార్లు దర్బాస్ లాలడమే కాకుండా చంపుతానని బెదిరించడం వలన తట్టుకోలేక హత్య చేసినట్లు ముద్దాయి నేరం ఒప్పుకున్నట్లు తెలిపారు. హత్యకు ఉపయోగించిన గొడ్డలి నీ ముద్దాయి వేసుకున్న దుస్తులను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు మృతుడు కుమారుడు చైతన్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ముద్దాయిని జంగారెడ్డిగూడెం కోర్టులో హాజరు పరసనన్నట్లు సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ.వి క్రాంతికుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాపూ ఆశయాలకు ప్రతిబింబం సీతానగరం ఆశ్రమం




**సీతానగరం, పెన్ పవర్, అక్టోబర్ :02**:ఎందరో మహానుభావులు నడయాడిన పవిత్ర స్థలం కస్తూరిబా గాంధీ ఆశ్రమం అని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. 150 సంవత్సరాల చరిత్ర కలిగిన గౌతమి సత్య గృహ ఆశ్రమంలో శు క్రవారం గాంధీ జయంతి సందర్భంగా కస్తూర్బా ఆశ్రమాన్ని రాజానగరం టిడిపి ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి తో కలిసి సందర్శించి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుమాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆశయాలను సాధించాలని పేర్కొన్నారు.స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ అందించిన సేవలను, ఆయన అనుసరించిన సత్యం, అహింసా మార్గాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి నాయకులు వలవల రాజా, గద్దె వెంకటకృష్ణ చౌదరి, కాండ్రు శేఖర్, అసిన్ బాబు, మద్దిపాటి సుజీరాజు, రాజానగరంతెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు పల్లి శశికళ, చెరుకూరి ఫణికుమారి,తెలుగు యువత నాయకులు ఓబులునేని కృష్ణ చైతన్య,కందుల బాబు రాయుడు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొందేసి పూర్ణచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచి వైద్య శిబిరం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 2:** స్వర్గీయ గొందేసి పూర్ణచంద్రారెడ్డి 87వ జయంతిని పురస్కరించుకుని గొందేసి పూర్ణచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్ర వారం బాలాజీపేట జంక్షన్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ గొందేసి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రజలు హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు.ఈ కార్యక్రమా నికి మాజీ మంత్రులు తానేటి వనిత, చెల్లుబోయిన వేణు, మాజీ ఎమ్మెల్యేలు జక్కంపూడి రాజా, గురుమూర్తి రెడ్డి, రౌతు సూర్యప్రకాశరావు, తలారి వెంకట్రావు,గురుమూర్తి రెడ్డి, గిరిజాల బాబు, డాక్టర్ గూడూరు శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, వైసీపీ యూత్ నాయకులు జక్కంపూడి గణేష్, కేఆర్‌జే రాజేష్, నక్క రాజబాబు, బాక్స్ ప్రసాద్ న్యాయవాదులు, స్థానిక నాయకులు తదితరులు హాజరయ్యారు.

ముందుగా నాయకులు గొందేసి పూర్ణచంద్రారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వాసవి ఐ కేర్ హాస్పిటల్, స్మార్ట్ హాస్పిటల్, శ్రీవాణి డెంటల్ హాస్పిటల్ వారి సహకారంతో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వివిధ రకాల వైద్య పరీక్షలు, కంటి, దంత వైద్య సేవలు అందించారు.ఈ సందర్భంగా మాజీ హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ గొందేసి పూర్ణచంద్రారెడ్డి ఎంతోమందికి ఉపాధి అవకాశాలు కల్పించిన ఆయన చేసిన సామాజిక సేవలు ప్రజల మధ్య నిలిచిపోతాయన్నారు. మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు మాట్లాడుతూ పూర్ణచంద్రారెడ్డి పారిశ్రామికవేత్తగా, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలిచే వ్యక్తిగా గుర్తింపు పొందార న్నారు. తండ్రి సేవా తత్వం శ్రీనివాసులు రెడ్డి నడుస్తు న్నారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ పూర్ణచంద్రారెడ్డి అభ్యుదయ భావాలు కలిగిన వ్యక్తి అని, తండ్రికి తగ్గ తనయుడిగా సేవలను కొనసాగి స్తున్నారన్నారు. ట్రస్ట్ చైర్మన్ గొందేసి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి అడుగుజాడల్లోనే నడుస్తానని, ట్రస్ట్ ద్వారా భవిష్యత్తులో మరిన్ని సేవలు చేపడతామని తెలిపారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

## ఆర్ఎంసీ కార్యాలయం లో ఘనంగా గాంధీ జయంతి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 2:**దేశానికి స్వాతంత్ర్యం సాధించిన గాంధీ మహాత్ముడు చూపిన మార్గం నేటితరానికి అనుసరణీయమని అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్ కొనియాడారు. జాతిపిత మహాత్మగాంధీ జయంతిని పురస్కరించుకుని నగరపాలక సంస్థ కార్యాలయంలోని ఆ మహనీయుని విగ్రహానికి శుక్రవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అదనపు కమిషనర్ మాట్లాడుతూ సత్యం, అహింసలను ఆయుధాలుగా చేసుకుని, శాంతియుతంగా పోరాటం చేసి దేశానికి గాంధీ మహాత్ముడు స్వాతంత్ర్యం సాధించి పెట్టారని తెలిపారు. సహాయ నిరాకరణోద్యమం, విదేశీ వస్త్ర బహిష్కరణ, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా స్వాతంత్ర్య సముపార్జనకు ఆయన పిలుపు నిచ్చిన ప్రతి పోరాటంలోనూ ప్రజలు భాగస్వాములయ్యారన్నా రు. ఆ మహనీయుని ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ పునరంకితం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ, సెక్రటరీ శైలజవల్లి, ఎంహెచ్ఓ వినూత్న, ఈఈలు మదర్షా అలీ, మాధవి, మేనేజర్ అబ్దుల్ మలిక్, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నన్నయ విశ్వవిద్యాలయంలో గాంధీ జయంతి



**రాజమహేంద్ర వరం పెన్ పవర్ అక్టోబర్2:**ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి నిర్వహించారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటి సమాజానికి ఆదర్శప్రాయమన్నారు. గాంధీజీ ఆశయాలను యువత తమ జీవితంలో ఆచరించాలని, సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తమ వంతు కృషి చేయాలని ఆమె కోరారు. విద్యార్థులు గాంధీజీ జీవితం, సిద్ధాంతాలను తెలుసుకొని వాటిని ఆచరణలో పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధికారులు డి. జ్యోతిర్మయి, డి. కళ్యాణి, బి. కెజియారాణి, కె.శ్రీరమేష్, ఎం. గోపాలకృష్ణ, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొని గాంధీకి ఘన నివాళులు అర్పించారు

## ప్రత్యేక మహిళా కారాగారంలో ఘనంగా ఖైదీల సంక్షేమ దినోత్సవం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 2:**జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకుని స్థానిక ప్రత్యేక మహిళా కారాగారంలో శుక్రవారం ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కారాగారం ఆవరణలో మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఫ్యామిలీ కోర్టు, 9 అదనపు జిల్లా సెషన్స్ జడ్జి జి. షణ్ముఖరావు, 4 అదనపు సివిల్ జడ్జి, 4అదనపు ప్రథమ శ్రేణి మేజిస్ట్రేట్ టి.వి. రాఘవేంద్రరావు, జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, ఓ ఎన్ జీ సి మానవ వనరుల విభాగం జనరల్ మేనేజర్ రామారావు, బోర్డు ఆఫ్ విజిటర్స్ సోషల్ వర్కర్ డాక్టర్ ప్రియాంక, రోటరీ క్లబ్ అధ్యక్షుడు రాజేంద్ర, కార్యదర్శి రాంబాబు, లయన్స్ క్లబ్ సభ్యురాలు మంగతాయారు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ బోధించిన సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత, మానవతా విలువలు, ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సత్ప్రవర్తనతో సాగాలని మహిళా ఖైదీలకు సూచించారు. మహిళా ఖైదీలు సైతం గాంధీజీ బోధించిన సూత్రాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు.మహిళా ఖైదీలకు క్రీడలు, పాటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. నృత్యాలతో నాటికలను మహిళా ఖైదీలు ప్రదర్శించారు. వారి ప్రదర్శనలు ఆకర్షణగా నిలిచాయి. కారాగారంలోని ఖైదీలకు న్యాయ సహాయం పరిశీలించి, న్యాయవాదులు లేని వారికి ఉచిత న్యాయ సహాయం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. మహిళ ఖైదీలతో సాంస్కృతిక ప్రదర్శనలను ఇవ్వడం జరిగింది. ప్రత్యేక మహిళా కారాగారం పర్యవేక్షణాధికారిణి సి.హెచ్. వసంతకుమారి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరా భారతి రాయ్, పి. పావని, కె. సుభాషిణి, బి. నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీకుమారికి 'స్వచ్ఛఆంధ్ర--స్వర్ణ ఆంధ్ర'అవార్డు



**వి.ఆర్.పురం పెన్.పవర్.అక్టోబర్.2** వడ్డిగూడెం అంగన్వాడీ కేంద్రాన్ని పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుతూ, ఆహ్లాదకరమైన వాతావరణం కోసం చెట్లు, మొక్కలను పెంచుతూ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న అంగన్వాడీ కార్యకర్త లక్ష్మీకుమారికి జిల్లా స్థాయిలో 'స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణ ఆంధ్ర' అవార్డు లభించింది. అంగన్వాడీ కేంద్రంలో ఎక్కడా చెత్తాచెదారం లేకుండా నిత్యం శుభ్రపరుస్తూ, చిన్నారులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు లక్ష్మీకుమారి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. కేంద్రం పరిసరాల్లో చెట్లు, మొక్కలను పెంచుతూ పచ్చదనాన్ని పెంపొందిస్తున్నారు. భారీ వర్షాలు, వరదల సమయంలో కూడా కేంద్రం పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ పరిశుభ్రతను కాపాడుతున్నారని అధికారులు గుర్తించారు. అంగన్వాడీ కేంద్రాన్ని నిత్యం శుభ్రంగా, ఆహ్లాదకరంగా నిర్వహించడంతో పాటు పచ్చదనాన్ని పెంపొందించేందుకు లక్ష్మీకుమారి చేస్తున్న కృషిని గుర్తించిన జిల్లా స్థాయి అధికారులు ఆమెను అవార్డుకు ఎంపిక చేశారు. స్వచ్ఛతను కేవలం కార్యక్రమాలకే పరిమితం చేయకుండా ప్రతిరోజూ ఆచరణలో చూపుతున్న ఆమె సేవలకు ఈ అవార్డు గుర్తింపుగా నిలిచింది.

జిల్లా కేంద్రం రంపచోడవరంలో జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్, చింతూరు ఐటీడీఏ పీవో చిట్టపులి నరేంద్ర పడాల్, ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, ఎస్టీ కమిషన్ సభ్యుడు బొజ్జి రెడ్డి, సభ్యురాలు గొర్లె సునీత తదితరుల సమక్షంలో లక్ష్మీకుమారి ఈ జిల్లా స్థాయి అవార్డును అందుకున్నారు. అవార్డు అందుకున్న సందర్భంగా లక్ష్మీకుమారి మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచడం తన బాధ్యతగా భావించి ప్రతిరోజూ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నానని తెలిపారు. కేంద్రానికి వచ్చే చిన్నారులకు పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో చెట్లు, మొక్కలను పెంచుతున్నానని చెప్పారు. వరదలు వచ్చిన సమయంలో కూడా కేంద్రం పరిసరాలను వెంటనే శుభ్రపరిచి యథావిధిగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు.

అంగన్వాడీ కేంద్రం పరిశుభ్రత, పచ్చదనం, నిర్వహణలో లక్ష్మీకుమారి చూపుతున్న శ్రద్ధను అధికారులు అభినందించారు. జిల్లా స్థాయిలో 'స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణ ఆంధ్ర' అవార్డు అందుకోవడం పట్ల తోటి అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది, గ్రామస్థులు ఆమెకు అభినందనలు తెలిపారు.

# 4 కిలోల గంజాయి పట్టివేత



**ఇద్దరు యువకులు అదుపులోకి. స్కూటర్ సీజ్**

**చింతూరు, పెన్ పవర్, అక్టోబర్ 2:**గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఇద్దరు యువకులను డొంకరాయి పోలీసులు పట్టుకుని, వారి వద్ద నుంచి 4 కిలోల గంజాయితో పాటు స్కూటర్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం. గంజాయి అక్రమ రవాణా జరుగుతున్నట్లు అందిన సమాచారంతో డొంకరాయి పోలీస్ స్టేషన్ చెక్‌పోస్ట్ వద్ద ఎస్ఐ చరణ్ నాయక్ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మధ్యాహ్నం సుమారు 3.15 గంటల సమయంలో టీవీఎస్ ఎన్‌టార్క్ 125 స్కూటర్‌పై వెళ్తున్న ఇద్దరు యువకులు పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించారు. అప్రమత్తమైన పోలీసులు వారిని వెంబడించి అదుపులోకి తీసుకున్నారు. తనిఖీ చేయగా వారి వద్ద 4 కిలోల గంజాయి లభించింది. దీంతో గంజాయిని, స్కూటర్‌ను సీజ్ చేశారు. పట్టుబడిన వారిలో చెరుకు దీపక్ (19), పిల్లమర్రి అజయ్ రామ్ (16) ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వీరిద్దరూ సూర్యాపేట, తెలంగాణ రాష్ట్రానికి చెందినవారుగా గుర్తించారు. ఘటనపై కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## మర్రిపాలెంలో గాంధీ జయంతి సందర్భంగా గ్రామసభ




**గంగవరం, పెన్ పవర్, అక్టోబరు 2:**మర్రిపాలెం గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని పంచాయతీ కార్యదర్శి జర్తా విశ్వనాథ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, ప్రజల సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, గ్రామానికి అవసరమైన మౌలిక వసతులపై చర్చించారు.కార్యక్రమంలో వీబీ జీరామ్‌జీ జె ఈ పద్మనాభరావు, వెల్ఫేర్ అసిస్టెంట్ కుశరాజ్, ఏఎన్ఎం సరోజ, సచివాలయ సిబ్బంది మంగయమ్మ, సూర్యకుమారి,టీడీపీ మండల కమిటీ అధ్యక్షుడు పల్లాల వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జనసేన యువ నాయకుడు గణేష్‌కృష్ణ, టీడీపీ సీనియర్ నాయకుడు బుల్లాబ్బాయి రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, టెక్నికల్ అసిస్టెంట్ రమణరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్, మాజీ సర్పంచ్ బాలు రెడ్డి, గ్రామ ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితులకు ఏకకాలంలో పరిహారం ఇవ్వాలి





**సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు లోకనాథం**

**చింతూరు పెన్ పవర్ అక్టోబర్ 2:** పోలవరం నిర్వాసితులందరికీ ఏకకాలంలో పూర్తిస్థాయి పరిహారం అందించాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు లోకనాథం డిమాండ్ చేశారు. అలాగే భారీ వర్షాలకు గిరిజన గ్రామాల్లో కొట్టుకుపోయిన వంతెనలు, కల్వర్టులకు వెంటనే మరమ్మతులు చేపట్టి రాకపోకలు పునరుద్ధరించాలని కోరారు. గిరిజన ప్రాంతాల్లో జీవో నంబర్ 3ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బైక్ ర్యాలీ రెండో రోజు ఏడుగురాళ్లపల్లి నుంచి ప్రారంభమై బొడ్డుగూడెం, తుమ్మల, బుర్రకనకోట, శుద్ధగూడెం, చిడుమూరు మీదుగా కుమ్మూరు వరకు కొనసాగింది. ఆయా గ్రామాల్లో ప్రజలు ర్యాలీకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లోకనాథం మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో తాగునీరు, రహదారుల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, వర్షాలు, తుఫాన్లతో పంటలు నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, పల్లపు వెంకట్, సీసం సురేష్, పులి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణతో సంపూర్ణ ఆరోగ్యం...







- ఆల్బెండజోల్ బాలలకు అండ
- నులిపురుగుల నివారణతో అనారోగ్యం దూరం
- వైద్యాధికారులు శ్రీదేవి, దినకర్

**ఎటపాక, న్యూస్ అప్డేట్:** నులిపురుగుల నివారణతో విద్యార్థుల్లో ఆరోగ్య సమస్యలు దూరమవుతాయని, ప్రతి విద్యార్థి తప్పకుండా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని వైద్యాధికారులు శ్రీదేవి దినకర్ అన్నారు. ఎటపాక మండల పరిధిలోని నెల్లిపాక, లక్ష్మీపురం, గౌరీదేవిపేట పిహెచ్ సి ల పరిధిలో అన్నీ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు గ్రామాల్లో గురువారం ప్రత్యేకంగా నులిపురుగుల నివారణ కార్యక్రమం చేపట్టారు. సెప్టెంబర్ 25న నిర్వహించాల్సిన ఈ కార్యక్రమం ప్రతికూల వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో వాయిదా వేసిన సంగతి తెలిసిందే. కాగా ఏజెన్సీలో ప్రత్యేకంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గౌరీదేవిపేట వైద్యాధికారులు శ్రీదేవి దినకర్ పలుచోట్ల నులిపురుగుల మాత్రలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు కడుపులో నులిపురుగులు ఉండటం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. ఆల్బెండజోల్ మాత్రలు విధిగా వేసుకోవాలని సూచించారు. దీనివల్ల విద్యార్థుల్లో ఎదుగుదలతో పాటు ఇతర ఇబ్బందు తగ్గుతాయన్నారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 2027 ప్రపంచకప్‌కు పాండ్యా కీలకం.. ఫిట్‌గా ఉంచడమే అసలు సవాల్: గంగూలీ

నితీశ్ రెడ్డి ప్రత్యామ్నాయంగా ఉండొచ్చన్న గంగూలీ

జడేజా కూడా మరో ఆప్షన్ అన్న మాజీ కెప్టెన్

సీమింగ్ ఆల్‌రౌండర్ అవసరమన్న గంగూలీ

తొలి మ్యాచ్‌లో ఆస్ట్రేలియాతో ఆడడం మంచిదేనని వ్యాఖ్య

దక్షిణాఫ్రికాతో జరిగే మ్యాచ్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని వెల్లడి



**హైదరాబాద్ పెన్ పవర్:** 2027 వన్డే ప్రపంచకప్‌లో భారత జట్టు బ్యాలెన్స్‌డ్‌గా ఉండాలంటే ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా కీలకమని మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ అన్నాడు. అతడిని పూర్తిగా ఫిట్‌గా ఉంచి, ప్రపంచకప్‌కు సిద్ధం చేయడం హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ముందున్న ప్రధాన సవాల్ అని పేర్కొన్నాడు. 2027 ప్రపంచకప్ అక్టోబర్ 2 నుంచి నవంబర్ 21 వరకు దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియాలో జరగనుంది. పాండ్యా ఇప్పటికే 2019, 2023 ప్రపంచకప్‌ల్లో భారత్ తరపున ఆడాడు. 2023లో బంగ్లాదేశ్‌తో మ్యాచ్ సందర్భంగా చీలమండ గాయం కావడంతో టోర్నీకి దూరమయ్యాడు. "ప్రపంచకప్‌లో భారత జట్టు సమతూకానికి హార్దిక్ చాలా ముఖ్యం. అతడిని మైదానంలో ఫిట్‌గా ఉంచడం గంభీర్, టీమ్ ముందున్న పెద్ద సవాల్. అతడు తగినంత క్రికెట్ ఆడటం లేదు. ఒకవేళ హార్దిక్ అందుబాటులో లేకపోతే నితీశ్ రెడ్డి తర్వాతి ప్రత్యామ్నాయం. కానీ నితీశ్‌ను హార్దిక్‌కు ప్రత్యామ్నాయంగా చూడాలంటే అప్పటివరకు అతడు వరుసగా క్రికెట్ ఆడాలి" అని గంగూలీ జియోస్టార్‌తో అన్నాడు. రవీంద్ర జడేజా కూడా మరో ప్రత్యామ్నాయమని గంగూలీ పేర్కొన్నాడు. అయితే దక్షిణాఫ్రికాలో అక్టోబర్‌లో జరిగే ప్రపంచకప్‌లో సీమింగ్ ఆల్‌రౌండర్ అవసరం ఉంటుందని వివరించాడు. భారత టాప్-5 బ్యాటర్లలో ఎవరూ బౌలింగ్ చేయకపోవడంతో ఐదు లేదా ఆరో బౌలింగ్ ఆప్షన్‌ను ఎక్కడి నుంచో తీసుకురావాల్సి ఉంటుందని చెప్పాడు. భారత్ తన తొలి మ్యాచ్‌లో ఆస్ట్రేలియాతో ఆడనుండటంపైనా గంగూలీ స్పందించాడు. తొలి మ్యాచ్‌లోనే బలమైన ప్రత్యర్థిని ఎదుర్కోవడం మంచిదేనన్నాడు. రెండో దశలో దక్షిణాఫ్రికాతో జరిగే మ్యాచ్ కోసం తాను ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని చెప్పాడు. సొంత గడ్డపై జరిగే ప్రపంచకప్‌కు దక్షిణాఫ్రికా బలమైన జట్టుతో వస్తుందని పేర్కొన్నాడు. మాజీ వికెట్‌కీపర్ పార్థివ్ పటేల్ కూడా షెడ్యూల్‌పై స్పందించాడు. ఆరంభంలోనే రెండు కఠినమైన మ్యాచ్‌లు ఆడటం ద్వారా జట్టు కాంబినేషన్‌ను పరీక్షించుకోవచ్చని, కీలక ఆటగాళ్ల ఫిట్‌నెస్, ఫామ్, వర్క్‌లోడ్‌ను అవసరానికి తగ్గట్టు నిర్వహించవచ్చని చెప్పాడు.

# ఆసియా క్రీడల్లో భారత్ కు మరో స్వర్ణం.. 44 ఏళ్ల నిరీక్షణకు తెరదించిన మహిళల హాకీ టీమ్

- ఆసియా గేమ్స్ మహిళల హాకీలో భారత్‌కు స్వర్ణ పతకం
- ఫైనల్లో చైనాపై 1-0 తేడాతో ఉత్కంఠభరిత విజయం
- 2028 లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌కు నేరుగా అర్హత సాధించిన భారత్



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత మహిళల హాకీ జట్టు అద్భుతం చేసింది. ఏళ్ల తరబడి ఊరిస్తున్న ఆసియా గేమ్స్ స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకుంది. ఏకంగా 44 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ శుక్రవారం జరిగిన ఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్ చైనాను ఓడించి పసిడి పతకాన్ని ముద్దాడింది. ఈ చారిత్రాత్మక విజయంతో భారత క్రీడా ప్రపంచంలో సంబరాలు అంబరాన్నంటాయి. అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత జట్టు 1-0 తేడాతో చైనాపై గెలుపొందింది. ఆట తొలి క్వార్టర్‌లోనే లాల్‌రెమ్‌సియామి హ్మార్జొతే అద్భుతమైన ఫీల్డ్ గోల్ చేసి భారత్‌కు ఆధిక్యాన్ని అందించింది. ఆ తర్వాత చైనా గోల్ కోసం తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ, భారత రక్షణ శ్రేణి గోడలా నిలిచింది. ముఖ్యంగా, గోల్ కీపర్ సవితా పూనియా ఒక కీలకమైన పెనాల్టీ స్ట్రోక్‌ను అడ్డుకుని జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. చివరి నిమిషం వరకు ఆధిక్యాన్ని కాపాడుకున్న భారత అమ్మాయిలు చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేశారు. భారత మహిళల హాకీ జట్టుకు ఆసియా క్రీడల్లో ఇది రెండో స్వర్ణం మాత్రమే. చివరిసారిగా 1982లో న్యూఢిల్లీలో జరిగిన ఆసియా గేమ్స్‌లో భారత్ స్వర్ణం సాధించింది. మళ్లీ ఇన్నేళ్లకు ఆ ఘనతను పునరావృతం చేసింది. ఈ విజయంతో భారత జట్టు 2028లో జరగనున్న లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌కు నేరుగా అర్హత సాధించడం మరో విశేషం. ఈ టోర్నీలో అద్భుత ప్రదర్శన కనబరిచిన భారత జట్టు, ఫైనల్‌కు ముందు సెమీఫైనల్లో దక్షిణ కొరియాపై 2-0 తేడాతో గెలిచిన విషయం తెలిసిందే. ఈ చారిత్రాత్మక విజయంపై క్రీడా లోకం హర్షం వ్యక్తం చేస్తోంది. కాగా, తాజా స్వర్ణంతో ఈ ఆసియా క్రీడల్లో భారత్ బంగారు పతకాల సంఖ్య 16కి పెరిగింది.

# 30 నిమిషాల్లోనే మూడు గోల్డ్ మెడల్స్.. ఆసియా క్రీడల్లో దుమ్మురేపిన భారత బాక్సర్లు, రెజ్లర్లు



**హైదరాబాద్ పెన్ పవర్:** జపాన్ వేదికగా జరుగుతోన్న 2026 ఆసియా క్రీడల్లో భారత రెజ్లర్లు, బాక్సర్లు దుమ్మురేపుతున్నారు. రెజ్లింగ్, బాక్సింగ్ విభాగాల్లో శుక్రవారం (అక్టోబర్ 2) 30 నిమిషాల వ్యవధిలోనే భారత్?కు? మూడు స్వర్ణ పతకాలు లభించాయి. బాక్సింగ్‌లో అంకుష్, పర్వీన్, రెజ్లింగ్‌లో సుజీత్ కల్కల్ ముగ్గురు గోల్డ్ మెడల్స్ సాధించారు. దీంతో ఆసియా క్రీడల్లో భారత్ స్వర్ణ పతకాల సంఖ్య 15కు చేరింది. ఓవరాల్?గా 75 పతకాలతో పాయింట్ల పట్టికలో ఇండియా స్థానానికి చేరుకుంది.

**అంకుష్ , పర్వీన్ పసిడి పంచ్**

2026 ఆసియా క్రీడల్లో భారత బాక్సర్లు అంకుష్ పంఘల్, పర్వీన్ హూడా పసిడి పంచ్ విసిరారు. శుక్రవారం (అక్టోబర్ 2) జరిగిన ఫైనల్స్?లో అద్భుతమైన ప్రదర్శనతో ఇద్దరు గోల్డ్ మెడల్స్ సాధించారు. మహిళల 65 కేజీల విభాగంలో చైనీస్ తైపీకి చెందిన చెన్ నిన్ చెన్‌పై పర్వీన్ హూడా థ్రిల్లింగ్ విక్టరీ సాధించింది. ప్రత్యర్థిపై పంచుల వర్షం కురిపించిన పర్వీన్ 3-2 తేడా పసిడి పతకాన్ని కైవసం చేసుకుంది.

తద్వారా ఆసియా క్రీడల చరిత్రలో బాక్సింగ్ విభాగంలో స్వర్ణం సాధించిన మూడో భారతీయ మహిళా అథ్లెట్‌గా పర్వీన్ రికార్డ్ సృష్టించింది. పురుషుల 85 కేజీల విభాగంలో పోటీపడ్డ భారత బాక్సర్ అంకుష్ పంఘల్ పసిడి పతకం సాధించాడు. ఫైనల్స్?లో కొరియా బాక్సర్ ను చిత్తుచిత్తుగా ఓడించాడు. 4-0 తేడాతో ఫైనల్ ను ఏకపక్షం చేసి బంగారు పతకాన్ని సొంతం చేసుకున్నాడు.

**సుజీత్ కల్కల్ పసిడి పట్టు**

ఆసియా క్రీడల్లో భారత యువ రెజ్లర్ సుజీత్ కల్కల్ చారిత్రాత్మక విజయం సాధించాడు. వీరోచిత పోరాటంతో గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నాడు. పురుషుల ఫ్రీస్టైల్ 65 కేజీల ఫైనల్స్?లో తజికిస్తాన్‌కు చెందిన అబ్దుల్‌మహ్‌జిద్ కుదీవ్?తో సుజీత్ పోటీపడ్డాడు. ఈ ఫైనల్ పోరు చివరి వరకు హోరాహోరీగా సాగింది. ఒక దశలో 2-9 పాయింట్లతో వెనుకబడ్డాడు. దీంతో భారత్ రెజ్లర్ ఓటమి ఖాయం అనుకున్నారు అంతా. కానీ సుజీత్ మాత్రం నిరాశ పడలేదు. ధైర్యంగా పోరాటం కొనసాగించాడు. సెకండ్ రౌండ్‌లో చెలరేగి ఆడుతూ వరుసగా 8 పాయింట్లు సాధించి 10-9 తేడాతో థ్రిల్లింగ్ విజయాన్ని అందుకుని పసిడి పతకాన్ని సాధించాడు. ప్రస్తుత ఆసియా క్రీడల్లో రెజ్లింగ్ విభాగంలో భారత్‌కు ఇదే తొలి స్వర్ణ పతకం కావడం విశేషం.

# మూడు భారీ యాక్షన్ బ్లాక్స్ తో డ్రాగన్ ఎక్కడికో!







యంగ్ టైగర్ ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న ప్రతిష్టాత్మక పాన్-ఇండియా చిత్రం -డ్రాగన్- పై అంచనాలు ఏ రేంజ్ లో ఉన్నాయో చెప్పాల్సిన పనిలేదు. ప్రశాంత్ నీల్ సినిమాలంటేనే విజువల్ వండర్స్, ఎమోషనల్ డెప్త్, గూస్ బంప్స్ తెప్పించే యాక్షన్ ఎపిసోడ్స్ అదిరిపోతాయి. తాజాగా -డ్రాగన్- విషయంలో నీల్ అంతకంటే రెట్టింపు స్థాయిలో యాక్షన్ ప్లాన్ చేసినట్లు వినిపిస్తోంది. ఈ సినిమా కేవలం యాక్షన్ ఎంటర్‌టైనర్‌లా కాకుండా హాలీవుడ్ స్థాయి సాంకేతిక విలువలతో విజువల్ విందుగా మలచడానికి నీల్ అండ్ టీమ్ అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఈ చిత్రంలో ప్రత్యేకంగా డిజైన్ చేసిన మూడు ప్రధాన యాక్షన్ బ్లాక్స్ సినిమాకే ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయట. జైలు నేపథ్యంతో వచ్చే జైల్ పార్కర్ ఫైట్, అత్యంత ఉత్కంఠభరితంగా సాగే 'జిటిసి కాళీమాత దగ్గర వచ్చే ఫైట్', రోమాలు నిక్కబొడుచుకునేలా చేసే 'బ్లడ్ ఫైట్ ఎపిసోడ్స్' ప్రేక్షకులకు అసలైన సినిమాటిక్ కిక్‌ను ఇవ్వబోతున్నాయంటున్నారు. ఇది సాధారణ ఫైట్లలా కాకుండా ప్రతి యాక్షన్ సీక్వెన్స్‌కు బలమైన భావోద్వేగ నేపథ్యం ఉండేలా ప్రశాంత్ నీల్ సీన్స్ సిద్ధం చేసినట్లు చెబుతున్నారు.

ఈ మూడు భారీ యాక్షన్ బ్లాక్‌లు సినిమా రన్‌టైమ్‌లో కీలక మలుపులుగా నిలుస్తాయట. కథను పరుగులు పెట్టించడంలో కీలక పాత్ర పోషిస్తాయని సమాచారం. సినిమాలో వచ్చే మొదటి ప్రధాన యాక్షన్ బ్లాక్ అయిన జైల్ పార్కర్ ఫైట్ గురించి ఇప్పటికే సోషల్ మీడియాలో చర్చ నడుస్తోంది. అత్యంత క్లిష్టమైన సెట్టింగుల మధ్య, భారీ హంగులతో తెరకెక్కించిన ఈ ఫైట్ సీక్వెన్స్ సినిమాలో హైలైట్‌గా నిలవనుంది. ఎన్టీఆర్ స్క్రీన్ ప్రెజెన్స్, ఆయన బాడీ లాంగ్వేజ్‌కు తగినట్లుగా ప్రశాంత్ నీల్ ఈ ఫైట్‌ను అత్యంత సహజంగా డిజైన్ చేశారట. ఈ ఎపిసోడ్‌లో ఎన్టీఆర్ చూపించే ఇంటెన్సిటీ, యాక్షన్ కొరియోగ్రఫీ ప్రేక్షకులను సీట్లలో కదలకుండా కట్టిపడేయడం ఖాయమని యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. ఇక రెండో కీలక ఘట్టమైన -జిటిసి కాళీమాత దగ్గర వచ్చే ఫైట్- ఈ చిత్రంలోనే అత్యంత శక్తివంతమైన ఎపిసోడ్‌గా నిలవబోతోందిట. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, విజువల్స్, ఆర్ట్ డిపార్ట్‌మెంట్ సృష్టించిన మ్యాజిక్ కలగలిపి ఈ ఫైట్‌ను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లనున్నాయంటున్నారు. కాళీమాత ప్రాంగణం నేపథ్యంలో వచ్చే యాక్షన్ సీక్వెన్స్‌లో ఎన్టీఆర్ మాస్ అండ్ రౌద్ర రూపం ప్రేక్షకులకు పూనకాలు తెప్పించడం పక్కా అంటున్నారు. ప్రశాంత్ నీల్ మార్క్ ఎలివేషన్స్, కెమెరా యాంగిల్స్ ఈ ఫైట్‌ను మరో స్థాయికి చేర్చనున్నాయి. థియేటర్లలో ఈ సీన్ వచ్చే సమయంలో ఫ్యాన్స్ ఇచ్చే రెస్పాన్స్ ఊహకందనట్లు ఉంటుందంటున్నారు. ఈ చిత్రంలోని మూడు ప్రధాన యాక్షన్ బ్లాక్స్‌లో అత్యంత క్రూరమైన, భావోద్వేగంతో కూడినదిగా చెబుతున్న -బ్లడ్ ఫైట్ ఎపిసోడ్- సినిమాకే అసలైన హైలైట్‌గా నిలవనుంది. కథను క్లైమాక్స్ మలుపు వైపు తిప్పే ఈ ఘట్టంలో యాక్షన్ పోరాటంలా కాకుండా ఒక సర్వైవల్ వార్ లా సాగుతుందిట. ప్రశాంత్ నీల్ తనదైన శైలిలో రక్తపుటేరులు పారేలా ప్రతి ఫ్రేమ్‌లోనూ ఇంటెన్సిటీ మిస్ కాకుండా ఎపిసోడ్‌ను డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. ఎన్టీఆర్ నటన ఈ ఫైట్‌కు ప్రాణం పోస్తుందని, వెండితెరపై ఈ విజువల్ వండర్ చూస్తున్నప్పుడు ప్రేక్షకులు మైమరచిపోవడం ఖాయమనే మాట బలంగా వినిపిస్తోంది.

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers, Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 1-17-1, Badeti Ramana Street, Near Mla House, 30th Word, Thadepalligudem , Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2834, E-Mail : Editorpenpower@Gmail.Com, Mobile: 9059465965